జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శుక్రవారం - 28 - ఫిబ్రవరి - 2025

# 'కుంభమేళాలో అసౌకర్యానికి గురైతే క్షమించండి'.. భక్తులకు మోదీ సందేశం

మొదటి పేజి తరువాయి

ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. "ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం". "ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉంది" అని మోదీ రాసుకొచ్చారు.

కుంభమేళాకు హార్వర్డ్ ప్రొఫెసర్ల ప్రశంసలు

ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. "ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా" అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు.

# SLBC టన్నెల్ దగ్గరికి ఎవరికీ అనుమతి ఇవ్వని అధికారులు

మొదటి పేజి తరువాయి

48 గంటల్లో సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొస్తాం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో టన్నెల్ వద్ద సహాయక చర్యలు వేగవంతం అయ్యాయి. ఈ నేపథ్యంలో టన్నెల్ చుట్టు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఈ ఆంక్షలు విధించారు.

కొనసాగుతోన్న టీబీటీ మిషన్ కటింగ్ పనులు..

ఎస్ఎల్బీసీ సొరంగంలో ఉన్న టీబీటీ మిషన్‌ను కట్ చేసేందుకు జేపీ కంపెనీ సంస్థ యజమాని జయప్రకాష్ గౌర్ అనుమతి లభించింది. దీంతో గత అర్ధరాత్రి నుంచి గ్యాస్ కటింగ్ మిషన్‌తో టీబీటీ మిషన్‌ను కట్ చేసే పనులను వేగవంతం చేసినట్లు సమాచారం. ఈ రిస్క్యూ ఆపరేషన్‌లో NDRF, SDRF,, నేవి, ఆర్మీ నిపుణులతో పాటు రాట్ హోల్ మైనర్స్ ప్రత్యేక నిపుణులు భాగస్వామ్యం అయ్యారు. ప్రమాద సమీప స్థలానికి చేరుకొని పేరుకుపోయిన బురదను బయటికి పంపి చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు ఎస్ఎల్బీసీ సొరంగంలో చేపడుతున్న సహాయక చర్యలు ఏ విధంగా కొనసాగుతున్నాయి అనే విషయాలను అధికార యంత్రం బయటికి పొక్కనివ్వడం లేదు.

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ - మూడో తేదీన ఫలితాలు !

మొదటి పేజి తరువాయి

టీడీపీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఉభయగోదావరి జిల్లాల అభ్యర్థిగా రాజశేఖరం పోటీ చేశారు. వైసీపీ ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయలేదు. దాంతో తెలుగుదేశం పార్టీతో ఇతర అభ్యర్థులు పోటీ పడ్డారు. బరిలో భారీగా అభ్యర్థులు నిలిచిన టీడీపీ ప్రదాన పార్టీగా బరిలో ఉంది. ఏపీలో అన్నిచోట్లా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అయితే పలు చోట్ల అధికారులు టీడీపీకి మద్దతుగా పని చేశారన్న ఆరోపణలు వచ్చాయి. పోలింగ్ బూత్ల వద్ద స్లిప్పులు ఇచ్చే కేంద్రాల్లో ప్రచార పోస్టర్లు ఉంచారని.. నేరుగా ఓటర్లకు ఒక్కో ఓటుకు రూ. మూడు వేల చొప్పున పంచారని ఇతర అభ్యర్థులు ఆరోపించారు. మాజీ ఎంపీ హర్షకుమార్ కొన్ని వీడియోలను మీడియాకు పంపించారు. ఇలాంటి చిన్న చిన్న ఘటనలు మినహా మిగతా అంతా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చంద్రబాబు, లోకేష్ తాడేపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అరవై శాతానికిపైగా ఓటింగ్ నమోదయినట్లుగా తెలుస్తోంది. బ్యాలెట్ పేపర్ తో నిర్వహించిన ఓటింగ్ కావడంతో పూర్తి వివరాలు రావడానికి మరో రోజు పట్టవచ్చని భావిస్తున్నారు.

తెలంగాణలో ప్రశాంతంగా పోలింగ్

తెలంగాణలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. బీఆర్ఎస్ బరిలో లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ జరిగింది. అయితే కాంగ్రెస్ పార్టీ కూడా ఒక్క గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలోనే పోటీ చేసింది. మిగతా రెండు టీచర్ ఎమ్మెల్సీలకు మిత్రపక్షాలకు మద్దతు ఇచ్చింది. ఆ ఒక్క స్థానంలో గెలిచి తీరాలని కాంగ్రెస్ , బీజేపీ గట్టిగా ప్రయత్నించాయి. పోలింగ్ కూడా జోరుగా సాగింది. అరవై శాతానికిపైగా ఓటింగ్ నమోదయ్యాయి. ఎక్కడా చిన్న చిన్న వివాదాలు కూడా తలెత్తకుండా పోలింగ్ ముగిసింది.

మూడో తేదీన ఫలితాలు

మూడో తేదీన కౌంటింగ్ జరుగుతుంది. బ్యాలెట్ పేపర్లతో నిర్వహించిన ఎన్నిక కావడంతో కౌంటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా సాగనుంది. అదే సమయంలో గెలుపు లెక్క కూడా వేరుగా ఉంటుంది. పోలైన ఓట్లలో యాభై శాతం వస్తేనే ఎవరైనా గెలుస్తారు.లేకపోతే రెండో ప్రాధాన్యత ఓటును లెక్కించాల్సి ఉంటుంది.

# స్కిల్‌బీ ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్ కు జర్మన్ భాషలో శిక్షణ



మొదటి పేజి తరువాయి

అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ వల్ల ప్రతి ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వింజమూరి రవిచంద్ర గౌతమ్, సీఈఓ ఉజ్వల్ చౌహన్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10వేల మందికిపైగా విదేశాల్లో ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. స్కిల్‌బీ అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ రిక్రూట్‌మెంట్ స్టార్టప్‌లలో ఒకటిగా ఉందని తెలిపారు. జర్మనీ, పోలాండ్, హంగేరీ, లిథువేనియా, లాట్వియా, ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు. ఏపీఎస్-ఎస్‌డీసీ భాగస్వామ్యంతో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం స్పెషలైజేషన్ తో గ్రాడ్యుయేషన్ పొందిన నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏపీఎస్ఎస్‌డీసీలు భాషా నైపుణ్య కొరతను పరిష్కరించి, ఏపీని నైపుణ్య రాజధానిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, విశాఖపట్నంలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేల మందికి పైగా నర్సింగ్ విద్యార్థులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఏపీఎస్-ఎస్‌డీసీ సీఈఓ గణేశ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మనోహర్, మెడిక్రూటర్ ఎండీ రోనాల్డ్ రెస్కే పాల్గొన్నారు.

# అసౌకర్యం కలిగితే క్షమించండి

న్యూఢిల్లీ: ఉ త్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45రోజుల పాటు సాగిన మహా కుంభమేళా ఘనంగా ముగిసింది. ఈ నేపథ్యంలో కుంభమేళాను 'ఐక్యతా మహాయజ్ఞం'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. శతాబ్దాల అణచివేతకు ముగింపు, కొత్త శకం ఆవిర్భావానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులు అసౌకర్యానికి గురైతే క్షమించాలని కోరారు. కుంభమేళా గురించి ప్రధాని గురువారం తన బ్లాగులో రాశారు. 'మహా కుంభమేళా ముగిసింది. ఐక్యత మహా యజ్ఞం పూర్తయింది. ఒక జాతి మేల్కొన్నప్పుడు, వందల సంవత్సరాల నాటి బానిస మనస్తత్వ సంకెళ్లను విచ్ఛిన్నం చేసి, కొత్త చైతన్యంతో శ్వాస తీసుకోవడం ప్రారంభించినప్పుడు.. జనవరి 13నుంచి ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఐక్యత మహాకుంభ్‌లో మనం చూసిన దృశ్యమే కనిపిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. 'ఈ కుంభమేళా ఐక్యతకు ప్రతీక. గత 45 రోజులుగా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రతిరోజూ సంగమ తీరానికి తరలి వచ్చారు. పవిత్ర త్రివేణీ సంగమంలో స్నానం చేయాలన్న భావోద్వేగాల ప్రభంజనం భక్తుల్లో పెరుగుతూనే ఉంది. గంగా, యమున, సరస్వతి నదుల సంగమం ప్రతి భక్తుడిలోనూ ఉత్సాహాన్ని, శక్తిని నింపుతోంది. కుంభమేళా నేటి ఆధునిక యుగంలో ప్రణాళికలు, విధానాల రూపకల్పన నిపుణులతో పాటు మేనేజ్‌మెంట్ నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. ఇంత గొప్ప కార్యక్రమాన్ని మొత్తం ప్రపంచంలో దేనితోనూ పోల్చలేం. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు' అని మోదీ రాసుకొచ్చారు. 'సంగమ తీరానికి ఇన్ని కోట్లమంది ప్రజలు ఎలా వచ్చారా అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ కోట్లాది మందికి ఎవరూ అధికారికంగా ఆహ్వానాలు పంపలేదు. అయినా కుంభమేళాకు వచ్చిన ప్రజలు పవిత్ర సంగమంలో పుణ్య స్నానాలు చేశారు, అమెరికా జనాభా కంటే దాదాపు రెట్టింపు మంది పుణ్య స్నానాలు ఆచరించారు. భవిష్యత్తులో దీనినుంచి ప్రేరణ పొంది ఇదే విశ్వాసం, ఐక్యతతో ముందుకు సాగాలి' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహా కుంభమేళాను విజయవంతం చేసినందుకు యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని, ప్రయాగ్‌రాజ్ ప్రజలను ప్రధాని ప్రశంసించారు.

# గోల్ఫ్ కోర్స్-విల్లా భూముల వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకుందాం

మొదటి పేజి తరువాయిం



సదరు కమిటీకి తోడు న్యాయ నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయాలని తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రెండు కమిటీలు అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. న్యాయ వివాదాల అధ్యయనానికి, సామరస్య పూర్వక పరిష్కారానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని ఎమ్మార్ సంస్థ ప్రతిపాదించింది. అందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే న్యాయ నిపుణుల కమిటీ ఎమ్మార్ సంస్థ ఏర్పాటు చేసే లీగల్ ఏజెన్సీతో సంప్రదింపులు జరిపి, తదుపరి ఏం చేయాలన్న దానిపై సలహాలు అందిస్తుంద ని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. ఎమ్మార్ భూముల వ్యవహారం పరిష్కారానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. భారత విదేశాంగ శాఖ నుంచి, న్యాయశాఖ నుంచి సొలిసిటర్ జనరల్ కూడా కొన్ని సూచనలు చేశారు. నిర్ణయం తీసుకొనే సమయంలో వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటారు.

నానక్‌రాంగూడలో 532 ఎకరాలు

ఎమ్మార్ వివాదం మొదలై రెండు దశాబ్దాలు గడిచింది. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఈ కంపెనీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలు, ప్రభుత్వానికి తక్కువ ఆదాయం వచ్చేలా సదరు కంపెనీ ప్రయత్నాలు చేసిందన్న ఆరోపణలు మొత్తం వ్యవహారంపై సీబీఐ, ఈడీ కేసులకు దారితీశాయి. హైకోర్టులోనూ కేసులున్నాయి. విల్లా ప్లాట్లకు డబ్బులు చెల్లించిన వారు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. దర్యాప్తు సంస్థల కేసులతో పాటు అనేక న్యాయపరమైన కేసులు కొనసాగుతున్నాయి. 2002లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు దుబాయ్‌కు చెందిన ఎమ్మార్ కంపెనీకి హైదరాబాద్‌లోని నానక్‌రాంగూడలో 532 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఒప్పందం కుదిరింది. అక్కడ ఒక గోల్ఫ్‌కోర్స్, కన్వెన్షన్ సెంటర్, హోటల్, విల్లాలు అభివృద్ధి చేయాలి. ఎకరం రూ.29 లక్షల చొప్పున ఎమ్మార్ కంపెనీకి కేటాయించారు. అక్కడ విల్లా ప్లాట్లను అభివృద్ధి చేసి అమ్మగా వచ్చిన ఆదాయంలో 26 శాతం నాటి ఏపీఐఐసీకి ఇవ్వాలని ఒప్పందంలో పెట్టారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని రద్దు చేసింది. మళ్లీ కొత్తగా ఒప్పందం చేసుకుంది. కొత్త ఒప్పందంలో ఏపీఐఐసీకి వచ్చే వాటాను 26 శాతం నుంచి సుమారు 5 శాతానికి తగ్గించేశారు. ఎమ్మార్ సంస్థ, ఆ సంస్థ తరఫున మార్కెటింగ్ కోసం ఏర్పాటు చేసుకున్న స్టైలిష్ హోమ్ సంస్థలు వందకు పైగా విల్లా ప్లాట్లను విక్రయించాయి. అవన్నీ 500 గజాలు విల్లా ప్లాట్లు. గజం రూ.45 వేల చొప్పున అమ్మారు. అంటే, ఒక్కో ప్లాటు రూ.2.25 కోట్ల చొప్పున విక్రయించారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన వాటా లెక్కలు చూపించినప్పుడు గజం రూ.5 వేలకే అమ్మినట్లు చూపించారని ఆరోపణలు వచ్చాయి. అంటే ఒక విల్లా ప్లాట్‌ను రూ.25 లక్షలకే అమ్మినట్లు లెక్క చూపడం ద్వారా రెండు కోట్ల రూపాయల లెక్క దాటేశారని అప్పట్లో వెలుగులోకి వచ్చింది. ఎమ్మార్ కంపెనీ విల్లా ప్లాట్ల అమ్మకం ద్వారా వచ్చిన మొత్తం రూ.96.01 కోట్లలో 45.21 కోట్లను సౌత్ ఎండ్ ప్రాజెక్ట్స్‌కి బదిలీ చేసింది. ఇందూ(జగన్ క్విడ్ ప్రో కో కేసుల్లో నిందితుడిగా ఉన్న శ్యాంప్రసాద్‌రెడ్డిది) ప్రాజెక్టుకు రూ.36.82 కోట్ల మేర బదిలీ చేశారు. అసలు ఏపీఐఐసీకే తెలియకుండా ఎమ్మార్ కంపెనీ ఎమ్మార్ హిల్స్ ప్రాపర్టీసతో ఆ స్థలం అభివృద్ధికి ఒప్పందం చేసుకుంది. ఈ వ్యవహారాలకు సంబంధించి పలువురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఎమ్మార్ సంస్థ ప్రతినిధులు, స్టైలిష్ హోమ్స్ ప్రతినిధులు అందరిపైనా ఈడీ, సీబీఐలు కేసులు నమోదు చేసి విచారిస్తున్నాయి. ఎమ్మార్ నుంచి విల్లా ప్లాట్లు కొనుగోలు చేసిన వారు తమ ప్లాట్లను తమకు ఇవ్వకపోవడంతో సదరు సంస్థపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో కేసులు వేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. ఈ భూముల్లో ఒక్క విల్లా ప్లాట్‌ను కూడా ఎవరికీ రిజిస్ట్రేషన్ చేయడానికి వీల్లేకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరింది. ఈ కేసులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది.

ఆ భూముల విలువ రూ.40 వేల కోట్ల పైనే

ఎమ్మార్ ప్రాపర్టీసకు కేటాయించిన భూమి విలువ ఇప్పుడు రూ.40 వేల కోట్ల పైనే ఉంటుందని అంచనా. గచ్చిబౌలి ఫ్లై ఓవర్ నుంచి మొదలయ్యే అవుటర్ రింగు రోడ్డుకు కుడివైపున కూతవేటు దూరంలో ఈ భూమి ఎకరా రూ.100 కోట్ల వరకు పలికే అవకాశం ఉంది. ఏడాది క్రితం ప్రభుత్వం వేలం వేసిన నియో పోలీస్ భూముల కంటే ఇది గచ్చిబౌలికి చాలా దగ్గరలో ఉండడంతో అ?త్యధిక విలువలు పలికే అవకాశాలున్నాయి.

# దేశంలో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాం

మొదటి పేజి తరువాయి



అది సాధ్యం కాదని కొంద రన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ, హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి కచ్చితంగా తెలియదు.. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగింది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి

దేశంలో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని గర్వంగా చెబుతున్నానని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ కేఆర్‌సీ క్యాంపస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

అప్పుడు సాధ్యం కాదన్నారు..

'ప్రతిరోజూ బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంవోయూల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోంది. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా నిలిచాం. మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయి. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరు అన్నారు' అని సీఎం వివరించారు.

ఇప్పుడు నమ్ముతున్నారు..

'రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. మనం ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాం. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్‌కు హబ్‌గా మారుస్తున్నాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

రైజింగ్ ఆగదు..

'ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి ఖచ్చితంగా తెలియదు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను కొద్దిరోజుల కిందట ప్రారంభించుకున్నాం. మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం' అని రేవంత్ వ్యాఖ్యానించారు.

గర్వకారణంగా నిలిచింది..

'గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 60 దేశాలలో ఆపరేట్ చేస్తోంది. 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి.. అంచెలంచెలుగా హెచ్‌సీఎల్ పెద్ద స్థాయికి ఎదిగింది. ఇవాళ 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో.. దాదాపు 5 వేల మందితో కేఆర్‌సీలో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్‌సీఎల్ టెక్ హైదరాబద్‌లో గొప్ప పనులు చేస్తుంది' అని సీఎం వివరించారు.

# ప్రమాదంపై ప్రభుత్వానికే స్పష్టత లేదు : హరీష్ రావు

మీడియాతో మాట్లాడారు. సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం కలగవద్దనే ఇక్కడికి రాలేదని ఆయన పేర్కొన్నారు. ఘటన జరిగిన 6 రోజుల తర్వాత కూడా ప్రమాదంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంపై హరీష్ రావు మండిపడ్డారు. నేడు తమను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, బాధిత కుటుంబాలను దాచిపెట్టరని అన్నారు. రెస్క్యూ బృందాలకు, ప్రభుత్వ బృందాలకు మధ్య సమన్వయం లేదని వెల్లడించారు. మంత్రులు రోజూ హెలికాప్టర్లో వస్తున్నారు పోతున్నారని, అదేమన్నా టూరిస్ట్ స్పాట్ అనుకున్నారా అని హరీష్ రావు మండిపడ్డారు. ఇప్పటికీ కన్వేయర్ బెల్ట్ పని చేయడం లేదని, ప్రమాదం జరిగిన ఇన్నిరోజుల తర్వాత తట్టెడు మట్టి మాత్రమే బయటకు తెచ్చారని.. హడావుడి చేయడం తప్ప ఏమీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ లో చిక్కుకున్న 8 మంది ప్రాణాలపై ప్రభుత్వ చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా శిథిలాల తొలగింపు పనుల్లో వేగం పెంచాలని, నిపుణుల సలహాలు తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగినా సీఎం రేవంత్ రెడ్డి కి ఇక్కడికి వచ్చేందుకు టైమ్ దొరకడం లేదు, కాని ఎన్నికల ప్రచారానికి, ఢిల్లీ టూర్లకు మాత్రం ఆయనకు టైం దొరుకుతుందని అన్నారు. కాంగ్రెస్ 14 నెలల పాలనలో 4 ప్రాజెక్టులు కొట్టుకుపోయాయని, మరోవైపు కృష్ణా జలాలు ఏపీ తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నాయకులు ఒక్కరు కూడాఆ నోరు మెదపడం లేదు ఎందుకని హరీష్ రావు నిలదీశారు.

# హిందీ-సంస్కృతం.. 25 ఉత్తరాది భాషలను నాశనం చేశాయి: సీఎం స్టాలిన్

చెన్నై: హిందీ భాషకు వ్యతిరేకంగా తమిళనాడు తన పోరాటాన్ని ఉధృతం చేసింది. ఆ భాషను ఎట్టి పరిస్థితిలో అమలు చేయబోమని ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళ భాషను, తమిళ సంస్కృతిని కాపాడుకునేందుకు పోరాటం చేస్తానన్నారు. హిందీ భాషను కచ్చితంగా నేర్చుకోవాలన్న నిబంధనను వ్యతిరేకిస్తున్నామని, హిందీ భాష ఓ మాస్క్ అయితే, సంస్కృతం ఓ కనిపించని ముఖం అన్నారు. పార్టీ కార్యకర్తలకు రాసిన లేఖలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. మూడు భాషలు నేర్చుకోవాలని కేంద్ర సర్కారు కొత్తగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తెచ్చిన విషయం తెలిసిందే. అయితే కేంద్ర నిర్ణయాన్ని డీఎంకే వ్యతిరేకిస్తున్నది. బీహార్, యూపీ, మధ్యప్రదేశ్‌లో మాట్లాడే మిథిలీ, బ్రజ్‌భాషా, బుందేల్‌ఖండ్, అవధి లాంటి స్థానిక భాషలు.. హిందీ భాష ఆధిపత్యం వల్ల నాశనమైనట్లు స్టాలిన్ తన లేఖలో తెలిపారు. హిందీ-సంస్కృత భాషల ఆధిపత్యం వల్ల ఉత్తరాదికి చెందిన సుమారు 25 ప్రాచీన భాషలు అంతరించిపోయినట్లు స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. శతాబ్ద కాలం నాటి ద్రవిడ ఉద్యమం వల్ల.. తమిళ భాష, సంస్కృతిని రక్షించుకునట్లు చెప్పారు. మూడు భాషల పాలసీ షెడ్యూల్ ద్వారా.. చాలా వరకు రాష్ట్రాల్లో సంస్కృతాన్ని మాత్రమే ప్రమోట్ చేస్తున్నారని స్టాలిన్ ఆరోపించారు. బీజేపీ పాలిత రాజస్థాన్‌లో.. ఉర్దూ టీచర్లకు బదులుగా సంస్కృత టీచర్లను రిక్రూట్ చేస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ తమిళనాడులో త్రిభాషా విధానాన్ని అమలు చేస్తే, అప్పుడు మాతృభాషని పట్టించుకోరు అని, భవిష్యత్తు అంతా సంస్కృతమే అవుతుందని స్టాలిన్ తెలిపారు. ద్రవిడ నేత, దివంగత మాజీ సీఎం సీఎన్ అన్నాదురై.. తమిళనాడులో ద్విభాషా విధానం అమలుకు ప్రాముఖ్యత ఇచ్చినట్లు చెప్పారు. హిందీ-సంస్కృతం అమలు వల్ల తమిళ సంస్కృతి నష్టపోతుందని ఆయన అంచనా వేసినట్లు స్టాలిన్ చెప్పారు.

# రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం దురదృష్టం

రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నారంటూ రేవంత్ రెడ్డి నిన్న ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును కేంద్ర కేబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు రేవంత్ రెడ్డి నిరూపించాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధానాలకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రం నుండి నిధులు తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తానని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారా? అని ప్రశ్నించారు.

# తుది దశకు చేరుకున్న ఏపీ బడ్జెట్ కసరత్తు.. కీలక శాఖలకు భారీగా కేటాయింపులు.!




మొదటి పేజి తరువాయి

మరికొన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఈ హామీల అమలుకు భారీగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా, సంక్షేమ పథకాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్లలో రూ.60,000 కోట్ల వ్యయంతో అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి రూ.30,000 కోట్ల పైగా రుణాలకు హామీ తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సందర్భంగా దీనిపై మరింత క్లారిటీ ఇవ్వనుంది. పట్టణ పునరుద్ధరణ ప్రాజెక్టులు, మెరుగైన రహదారి కనెక్టివిటీ, పరిశ్రమల వృద్ధి, పునరుత్పత్తి శక్తి రంగాల్లో పెట్టుబడులు బడ్జెట్‌లో ముఖ్య ప్రాధాన్యత పొందనున్నాయి. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌ల అభివృద్ధి, తయారీ పరిశ్రమల వృద్ధి తదితర రంగాల్లో ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉచిత ఆరోగ్య సంరక్షణ పథకాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల బలోపేతం ఈ బడ్జెట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఆర్థిక శాఖకు 28 శాఖల బడ్జెట్ సమీక్షలు పూర్తి కావడంతో, మంత్రులంతా తమ శాఖలకు అధిక నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ మాత్రమే రూ.37,000 కోట్లు కోరగా, ప్రభుత్వం రూ.27,000 కోట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఈ పూర్తి స్థాయి బడ్జెట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్థిరపరిచేలా, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల పెట్టుబడులకు సమతుల్యత కల్పించేలా ఉండబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# వైసీపీ ఫ్యూచరేంటి.. జగన్ ఏం చేయాలి ..!

అమరావతి : : ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కే అవకాశం లేదు. ఇది ఇస్తే తప్ప అసెంబ్లీకి వచ్చేది లేదని జగన్ ప్రకటన. ఈ రెండు పరిణామాల మధ్య ఏపీ ప్రతిపక్షం వైసీపీ నలిగిపోతోంది. ఒకవైపు కూటమి సర్కారు



పంతం.. మరోవైపు.. తమ పార్టీ అధినేత భీషణ ప్రతిజ్ఞల తో వైసీపీ కేడర్ సహా ఎమ్మెల్యేలు కూడా నలిగిపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగుతుందని అనుకున్నా.. ఇదేమీ రేపో మాపో తేల్చే అంశం కాదు. తేలే అంశం కూడా కాదు. మరో 4 సంవత్సరాలకు పైగానే వ్యవహారం సాగనుంది. మరోవైపుఈ కేసు కోర్టులో ఉందని అనుకున్నా.. నిర్ణీత కాల వ్యవధిలో ఈ కేసును పరిష్కరించాలన్న నియమాలేమీ కోర్టుకు లేదు. దీంతో వైసీపీ ఎమ్మెల్యేలు అంతర్మథనం చెందుతున్నారు. మరో వైపు.. కూటమి కూడా బలంగా ఉండడం... తమ బంధం మరింత బలపడుతుందన్న వాదనలు చేయడం కూడా.. వైసీపీకి ఇప్పుడు దిక్కు తోచని పరిస్థితిని కల్పిస్తోంది. సాధారణంగా కూటమి పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో చికాకులు.. పెకాకులుగా మారి.. బంధాలు బలహీన పడుతున్న పరిస్థితి ఉంటుంది. కానీ, ఇలాంటి వాటిని తాము సంయుక్తంగా ఎదుర్కొంటామే తప్ప.. తాము బలహీన పడేది లేదన్నది కూటమి చెబుతున్న మాట. ఇది మరింతగా వైసీపీలో రచ్చకు దారితీస్తోంది. అంటే.. తాము ఒంటరిగానే మరోసారి పోరుకు సిద్ధం కావాల్సి ఉంటుంది.ఈ నేపథ్యంలో వైసీపీ భవిష్యత్తు ఏంటి? ఎలా ముందుకు సాగాలి? జమిలి వచ్చినా.. సాధారణమే జరిగినా.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. వైసీపీని తీరం చేర్చేందుకు ఉన్న మార్గాలు ఏంటనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మరీ ముఖ్యంగా అధినేత వ్యవహార శైలిని కూడా తప్పుబడుతున్న నాయకులు పెరుగుతున్నారు. "సభకు వెళ్దాం.. రాలేదన్న అపవాదు ఎందుకు? పైగా ప్రజలకు కూడా అన్నీ అర్థమవుతున్నాయి" అని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించినట్టు పార్టీ వర్గాల మధ్యే చర్చ సాగుతోందంటే.. సభకు వెళ్లే విషయంపై ఎంతగా మధన పడుతున్నారో అర్థం అవుతుంది. ఈ నేపథ్యంలో జగన్ ముందున్న ప్రధాన కర్తవ్యాలు రెండే రెండు. ఒకటి సభకు వెళ్లడం. తద్వారా ఎదురయ్యే అన్ని అవమానాల ను ఆయన భరించడం.. తద్వారా.. ప్రజల నుంచి సానుభూతిని రాబట్టుకోవడం. వచ్చే నాలుగేళ్లలో సభలో తమ గురించి అవమానాలు ఎదుర్కొన్నారన్న సంకేతాలు పంపించడం ద్వారా.. గతంలో ఓదార్పు యాత్రలద్వారా లభించిన సానుభూతిని తిరిగి జగన్ పొందేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా రెండో అంశం ప్రజల మధ్యకు వెళ్లడం. ప్రజల సమస్యలను ప్రస్తావించడం.. తెలుసుకోవడం ద్వారా.. వాటిని ఎక్కువగా ప్రచారంలోకివచ్చేలా చేయడం. ఈ రెండు మాత్రమే వైసీపీకి జవజీవాలు అందిస్తాయని అంటున్నారు పరిశీలకులు.

## శ్రీమన్ కాశీ మహా విశ్వేశ్వర ఆలయంలో అంబరాన్నంటిన శివరాత్రి వేడుకలు



శింగనమల నియోజకవర్గం (జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలో వెలసిన శ్రీమన్ కాశి మహా విశ్వేశ్వర ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవోపేతంగా ఆలయ పండితులు నిర్వహించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని లింగాకారుడైన పరమేశ్వరుని శివలింగానికి వేకువ జాము నుంచి గణపతి పూజ, మహాన్యాస ఏక వార రుద్రాభిషేకము, పురుష సూక్తము, శ్రీ సూక్తము, పంచామృత అభిషేకము తదితర పూజా కార్యక్రమాలను పండితులు మాడుగుల రాఘవేంద్ర శర్మ, మాడుగుల చంద్రమౌళి శర్మ, మాడుగుల మణికంఠ శర్మ, మాడుగుల నాగభూషణ శర్మ నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తజన సందోహం మండలానికి చెందిన చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా తరలివచ్చి శివనామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారుమరోగిపోయింది. గ్రామ పెద్దలు మరియు భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ఆలయ సందర్శనానికి వచ్చిన భక్తులందరూ స్వీకరించడం విశేషం. అనంతరం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో నిర్వహించిన పార్వతీ పరమేశ్వర కళ్యాణంను భక్తుల సమక్షంలో కనులవిందుగా అత్యంత వైభవోపేతంగా పండితుల వేద మంత్రోశ్చరణల మధ్య పండితుల రాఘవేంద్ర శర్మ నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించడానికి భక్తులు విశేషంగా తరలి రావడం గమనార్హం. అనంతరం ధర్మవరం మండలం వారిచే నిర్వహించబడిన తోలుబొమ్మలాట భక్తాదులను విశేషంగా ఆకట్టుకోవడం గమనార్హం. ఈ వేడుకలలో ఎటువంటి అపశృతులు జరగకుండా ఎస్సై సాగర్ నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలను చేపట్టారు.

## నార్పల భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్బంగా చిత్ర పటానికి నివాలి.



నార్పల,(జనం రిపోర్టర్ ):స్వాతంత్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ గారి 94 వ వర్ధంతి పురస్కరించుకొని నార్పల భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి, చాణక్య, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, స్వతంత్రం కోసం ఇలాంటి పోరాట యోధుల గురించి మనం తెలుసుకోవాలి చంద్రశేఖర్ ఆజాద్ గారు అతి చిన్న వయసులోనే స్వతంత్ర సమరయోధుల్లో పాల్గొని బ్రిటిష్ వారిని ఎదిరిస్తూ అతి చిన్న వయసులోనే భరత మాత ఒడిలో చేరిన గొప్ప మహనీయులు బ్రిటిష్ వారి సైన్యం చుట్టుముట్టినప్పుడు వారి చేతిలో మరణం కంటే నా చేతిలో నేనే మరణించడం భారత మాత కి ప్రాణత్యాగం చేసుకున్నట్టు ఉంటుందని తన చేతిలో ఉన్న రివాల్వర్ తో ఆయనే కాల్చుకొని చనిపోతూ భారత్ మాతాకీ జై అనే నినాదంతో ప్రాణాలు అర్పించడం జరిగింది ఇలాంటి వారి పోరాట ఫలితంగానే మనకి స్వతంత్రం వచ్చింది ఇలాంటి మహనీయులు జయంతులు, వర్ధంతిలు జరుపుకుంటూ స్వతంత్ర సమరయోధుల ఇలాంటి వారి చరిత్రను మన పాఠ్య పుస్తకాల్లో చేర్చి విద్యార్థి దశ నుంచి దేశసేవ అలవాటు చేయాలని స్వతంత్రం కోసం పోరాడిన వారి పేరు ప్రత్యేకతలను ఇలాంటి మహనీయులని మొరుగులు పెట్టారు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని స్వతంత్ర సమరయోధుల పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలని వివరించడం జరిగింది.



## శివపురం ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య...! బోర్ వేసి మోటర్ బిగించిన ఆర్డిటి సంస్థ...!



సింగనమల(జనం రిపోర్టర్ ):మోటార్ కి కరెంటు ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం..!నిర్లక్ష్యం నీడలో విద్యుత్ అధికారులు,సిక్స్ వే రోడ్డు కాంట్రాక్టర్లు...?100 గజాల విద్యుత్ లైన్ కోసం 100 రోజుల నుండి నిరీక్షణ...! శింగనమల మండలం చక్రాయపేట పంచాయతీలోని శివపురం ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని ఎస్సీ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తమకు తాగునీటి సమస్య ఉందని అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ఎన్ని మార్లు చెప్పిన స్పందించకపోవడంతో చివరకు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు తెలిపడంతో స్పందించిన ఆర్డిటి స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఎస్సీ కాలనీలో బోరు వేయించి మోటార్ బిగించడం జరిగిందని కాలనీవాసులు తెలిపారు.అయితే విద్యుత్ అధికారులపై సిక్స్ వే రోడ్డు కాంట్రాక్టర్ సిక్స్ వే రోడ్డు కాంట్రాక్టర్ పై విద్యుత్ అధికారులు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ మోటార్ కు విద్యుత్ సప్లై చేయడకపోవడంతో తమ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాము కిలోమీటర్ దూరంలో వెళుతున్న చెరువు పెద్ద కాలువ నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ప్రధాన రహదారి ప్రక్కన త్రీఫేస్ లైన్ వుందని రోడ్డు ఇటు ప్రక్కకు కేవలం 100 గజాల దూరంలోని మోటార్ కు విద్యుత్ సప్లై చేయడానికి 100 రోజుల నుండి నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు విమర్శించారు.

## అశ్వారావుపేటలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**అశ్వారావుపేట జిల్లా**(జనం రిపోర్టర్ ): **పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. బ్యాలెట్ విధానంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. అశ్వారావుపేట మండల కేంద్రంలో ఓటింగ్ సజావుగా సాగేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. అదనపు బందోబస్తుతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అవకాశం ఉన్న ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఓటింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌కు తరలించనున్నారు.**

## నార్పల లో పట్టపగలే చోరీ!! 4.10 లక్షల రూపాయల డబ్బులు, ఐదు తులాల బంగారు చోర్ర బోదిబోమంటున్న బాధితులు





శింగనమల నియోజకవర్గం(జనం రిపోర్టర్ ): మండల కేంద్రంలోని దుగుమర్రి రోడ్డులో ఉన్న కృపా చర్చి వెనక వైపున ఉన్న చర్చి ఫాదర్ హరిజన డేవిడ్ కి చెందిన ఇంటిలో దొంగలు పడి నాలుగు లక్షల పదివేల రూపాయలు డబ్బులు, 5 తులాల బంగారును ఎత్తుకెళ్లారు. బాధితుడు పాస్టర్ హరిజన డేవిడ్ నిన్నటి రోజున అనగా 20.02.2025 వ తేదీన (గురువారం) ఉదయం 9:40 నిమిషాలకు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి బత్తలపల్లి మండలంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు వెళ్ళామని పాస్టర్ హరిజన డేవిడ్ తెలిపారు. శిక్షణ తరగతులలో ముగించుకొని బత్తలపల్లి నుంచి మధ్యాహ్నం 3.40 నిమిషములకు ఇంటికి చేరుకున్నామని, అంతలోపలే ఈ దొంగతనం జరిగిందని తెలిపారు. ఇంటిలోనికి చొరబడ్డ దొంగలు 4.10 లక్షల రూపాయల డబ్బులు, ఐదు తులాల బంగారుని ఎత్తుకెళ్లారని తెలిపారు. మేము కర్నూలు జిల్లా నుంచి నార్పలకు వచ్చి దాదాపుగా 35 సంవత్సరములు అవుతుందని, చర్చి ఫాదర్ గా జీవనమును కొనసాగిస్తున్నానని బాధితుడు మీడియాకు తెలిపారు. మా దగ్గర ఉన్న ఆ డబ్బులు వారం వారం చర్చికొస్తున్న వారు చందాలు వేసుకుని చర్చి అభివృద్ధి కొరకు ఇచ్చిన సొమ్మని తెలిపారు. దొంగతనం జరిగిన తరువాత సదర్ ఎస్సై సాగర్ కి చరవాణిద్వారా సమాచారమని అందించామని, హుటా హుటినా పోలీసు వారు వచ్చి తమ ఇంటిని పరిశీలించి, మా ద్వారా ఫిర్యాదు తీసుకొనిన అనంతరం ఫింగర్ ప్రింట్ క్లూస్ టీమ్ ని పిలిపించారని, ఆ తరువాత పోలీస్ డాగ్ స్క్వాడ్ ని పిలిపించారని తెలిపారు. దయచేసి సత్వరమే తమకు తగు న్యాయము చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు.

### వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న నార్పల ప్రజలు

నార్పల మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో మండల ప్రజలందరూ బెంబేలెత్తుతున్నారు. ఈ రెండు లేదా మూడు నెలల మధ్యకాలంలో దొంగతనము జరగడం ఇది ఏడవ సారి. వరస చోరీల వలన ఏ కుటుంబం అయినా తాళం వేసి పోవాలంటేనే హడలెత్తుతున్నారు. దొంగలు చేస్తున్న దొంగతనాలకు రాత్రి పగలు అని తేడా లేకుండానే దొంగలు రెచ్చిపోతున్నారంటే ఇంతకు రక్షకబటులు ఉన్నట్లా లేనట్లా అని మండల ప్రజలు ఆందోళన పడుతున్నారు. జరుగుతున్న వరుస దొంగతనాల వలన నార్పల అడ్డా దొంగల అడ్డాగా మారిపోయిందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రెండు లేదా మూడు నెలల క్రిందట స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగిన చోరీలో 28 తులాల బంగారు, సంత మార్కెట్లో ఒక రైతుకు చెందిన మూడు లక్షల నగదును ఎత్తుకెళ్లడం, ఉద్ది భావి చేను ఏరియా లో జరిగిన చోరీలో నాలుగు తులాలు బంగారుని దోచుకెళ్లడం తదితర కేసులలో పురోగతి ఏమైందని గ్రామ ప్రజలు పోలీసులను ప్రశ్నిస్తుండడం గమనార్హం.

## 20 ఆదివాసీ కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత.... సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చేయూత డాక్టర్ కొనకళ్ల సుధారాణి ఆపన్న హస్తం



అశ్వారావుపేట,(జనం రిపోర్టర్ ):హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి ఆదివాసీ 20 కుటుంబాలకు నిత్యావసరాలు పండ్లు,బిస్కెట్స్ వితరణగా అందించారు. ఆ తర్వాత వారితో మాట్లాడారు...సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాను ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆమె వివరించారు.అశ్వారావుపేట మండలం గుంటిమడుగు దగ్గర రమణక్కపేట కాలనీలో ఆదివాసీలు పోషకాహారం పేదరికం వల్ల పోషకాహార లోపంతో బాధపడుతున్నారు అని తెలుసుకుని వారికి ఈ సహాయం



చేసినట్లు ఆమె తెలిపారు.ఆదివాసి ప్రజలు ఇబ్బంది పడటం.. అనారోగ్యానికి గురి కావటం తనను కలచి



వేసిందనని అన్నారు. అందుకే గురువారం నేరుగా ఆదివాసీలు ఉంటున్న ప్రాంతానికి ఉదయం 5:30 కి అక్కడకు చేరుకొని వారికి సహాయాన్ని అందించానని అన్నారు. అనంతరం ఆదివాసీలకు ఆరోగ్య సూచనలు చేశారు.

## ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు..



అశ్వారావుపేట,(జనం రిపోర్టర్ ):అశ్వారావుపేట మండలం మామిళ్ళవారిగూడెం మల్లేశ్వరస్వామి 70వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు క్యూలైన్‌లు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అయన వెంట జూపల్లి రమేష్, ప్రమోద్ ఉన్నారు.

## గ్రామాలలో మౌలికవసతులు కల్పించండి డి చిన్నప్ప యాదవ్‌సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



సింగనమల మండలం (జనం రిపోర్టర్ ):శివపురం సిపిఐ శాఖ జనరల్ బాడీ సమావేశం శివపురం గ్రామంలో జరిగినది.ఈ సందర్భంగాసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుడి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ, గ్రామాలలో మౌలిక వసతులు అయిన త్రాగినీరు వీధిలైట్లు విష జ్వరాలు ప్రబలకుండామురికి కాలువల పరిశు భ్రత,వీధికోళాయిలుఏర్పాటుచేయడము, గ్రామీణ రోడ్లు వేయడం గ్రామాలలో వలసలు పోకుండా పనులు కల్పించడం ప్రభుత్వ రంగ బాధ్యత వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే గ్రామాలలో వేసవి కాలం మొదలైనందున మౌలిక వసతుల పైన దృష్టి సారించాలని సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. శివపురం గ్రామంలో సిపిఐ గ్రామ కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. శాఖ కార్యదర్శిగా ఆదినారాయణ, సహాయ కార్యదర్శులుగా రాముడు ,రామాంజనేయులు తొమ్మిది మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, మరియు భాస్కర్, రాజమ్మ, వేదవతి ,భాగ్యలక్ష్మి, రామాంజనమ్మ ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## జెకె సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా మైదానంలో బోరు ఏర్పాటు..




ఎట్టపాక(జనం రిపోర్టర్ ):క్రీడాకారులు సౌకర్యార్థం ఒడిస్సా రాష్ట్రం , మల్కన్ జిల్లా,మోటు తాలూకా కేంద్రం క్రీడమైదనంలో బుదవారం జే.కే. సి.టి ట్రస్ట్ ఛైర్మెన్ జమాల్ ఖాన్ ఆధ్వర్యం లో త్రాగునీటి బోర్ ఏర్పాటు చేశారు.క్రీడాకారులకు మంచి నీటి ఆవశ్యకత కోసం జమాల్ ఖాన్ ను సంప్రదించగా తాను వెంటనే స్పందించి బోర్ ఏర్పాటు చేయడం ఐనది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, మాజీ సర్పంచ్ దారి లింగ, ముత్యాలరావు, సంపత్ విశ్వాస్, ఏడి ధనం, ఎండి హర్షద్, సిహెచ్ నరేష్, రాఘవయ్య, రాజారావు, ఎండి పతే ఖాన్, ట్రస్ట్ సభ్యులు ఎక్కే షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో మార్మోగిన శైవ ఆలయాలు.




ఎటపాక (జనం రిపోర్టర్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం 26 ఉదయం నుండి 27 ఉదయం వరకు మహా శివరాత్రి నేపథ్యంలో ఎటపాక మండలం పరిధిలోని గన్నవరం,గొల్లగూడెం, బుట్టాయి గూడెం శైవ ఆలయాలు శివ నామస్మరణలతో మార్మోగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువ జామున నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు.భక్తులు భారీగా తరలివచ్చి శివపార్వతులను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల కమిటీల వారు భక్తులకు ఎటువంటి అసౌక్యం కలగకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. దైవదర్శనం అనంతరం భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## : బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు 20 ఏళ్లుగా శివ భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న పిన్నంచర్ల గోవింద స్వామి కుమారులు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన శివ భక్తులు శివ మలధారులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని కీర్తిశేషులు పిన్నంచర్ల గోవిందస్వామి కుమారులు గురువారం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో పూజారి కరుణాకరయ్య ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, మహా మంగళ హారతి, తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. 20 ఏళ్లుగా అన్నదానం నిర్వహిస్తున్న పిన్నంచర్ల బంగారు ప్రకాష్, బంగారు భాస్కర్. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు అలాగే శివ దీక్షాపరులకు కీర్తిశేషులు పిన్నంచర్ల గోవిందస్వామి కుమారులు గత 20 ఏళ్లుగా అన్నదానం చేస్తూ వస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి దంపతులు, పరిమళ దంపతులు, బంగారు రవి, లావణ్య దంపతులు, భక్తులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి సందర్భంగా పులిహోర కేసరి జనసేన ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం



పెదకాకాని (జనం రిపోర్టర్ ):ఈరోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెదకాకాని సెంటర్లో పథకాన్ని గ్రామ జనసేన పార్టీ మరియు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర కేసరి మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగినది, ముఖ్యఅతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు ప్రచార కమిటీ కన్వీనర్ శ్రీ శిఖ బాలు జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్ మండల జనసేన పార్టీ నాయకులు గ్రామ జనసేన పార్టీ నాయకులు సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనే విజయ వంతం చేసినందుకు జనసేన పార్టీ తరఫున ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా జనసేన పార్టీ తరపున అభినందనలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా పెదకాకాని సెంటర్లో మజ్జిగ మంచినీరు పంపిణీ కార్యక్రమం




పెదకాకాని((జనం రిపోర్టర్ ):మహాశివరాత్రి సందర్భంగా పెదకాకాని శివాలయానికి వచ్చు భక్తులకు ,పెదకాకాని నాయీ బ్రాహ్మణ సోదరులు అందరూ కలిసి, పెదకాకాని సెంటర్ లో శివాలయానికి వచ్చు భక్తులకు,,(మజ్జిగలిమంచినీరులి)ఏర్పాటుచేసి ఉన్నారు..కావున మన సోదరులందరూ ఉదయం 10 గం,,లకు హాజరు అయ్యి ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సినది గా కోరుతున్నాము. మనం ఈ రోజున మహాశివరాత్రి సందర్భంగా శివాలయం రోడ్ లో చేసిన మజ్జిగ మంచినీరు పంపిణీ కార్యక్రమం విజయవంతం చేసినందుకు పెద్దకాకాని సోదరులందరికీ ధన్యవాదములు తెలుపుతూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మరియు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషగిరిరావు ముక్కెర రాజు మల్లికార్జున్ పల్లి కోన కోటేశ్వరరావు భాస్కర రావు ఎలవర్తి వాసు బనరావూరి కృష్ణ భవన్నారాయణ తాతారావు కొమ్మూరి వెంకట్రావు చిన్ని జిడుగు శేఖర్ కొల్లూరు వెంకట్రావు సదా శేఖర్ బాజీ సుబ్బారావు మరియు తదితరులు పాల్గొన్నారు ఇట్లు పెదకాకాని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం

## మహాశివరాత్రి సందర్భంగా పెద్దకాకాని సెంటర్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం




పెదకాకాని (జనం రిపోర్టర్ ):మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పెదకాకాని శివాలయానికి వచ్చు భక్తులకు పెదకాకాని సెంటర్లో ప్రతి సంవత్సరం ఈ సంవత్సరం కూడా మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి కాపు నాయకులు జనసేన నాయకులు మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య వడ్రాణం మార్కండేయ బాబు ,ఎల్లెల సిద్దు , కాటం వెంకట్రావు, పల్లంపాటి శ్రీనివాస్, మునగ సత్యం నారాయణ, శ్రీనాథ్, మున్ని, అరవిందు,వినయ్, మస్తాన్ ఈ కార్యక్రమం పాల్గొని జయప్రదం చేశారు ఇట్లు కాపు జన సంక్షేమ సంఘం పెదకాకాని

# శివరాత్రి పర్వదినము కిటకిటలాడిన కాకాని శివాలయం



పెదకాకాని (జనం రిపోర్టర్ ):గురువారము మధ్యాహ్నం గం.4.00 నుండి శ్రీ స్వామి వారి దివ్యరథోత్సవముశుక్రవారము మధ్యాహ్నం గం.4.00 నుండి శ్రీ స్వామి వారి దివ్య తెప్పోత్సవంపెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము మహాశివరాత్రి పర్వదినమున భక్తులతో కిటకిటలాడినది. శ్రీ భ్రమరాంబ అమ్మవారు భ్రమరాంబ అమ్మవారి1గా భక్తులను అనుగ్రహించినారు. తెల్లవారుజాము గం.3.00 నుండి భక్తులకు దర్శనము చేసుకున్నారు. శివరాత్రి పర్వదినమున రాత్రి 11.00 లకు లింగోద్భవకాలమున స్వామ వారికి ఏకాథ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగనని మరియు 12.00 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కళ్యాణము అత్యం వైభోపేతముగా జరుగునని ఆలయ పునః నిర్మాణ దాతలు శ్రీ కొల్లిపర వంశీకులు వారిచే అమ్మవారికి పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారిచే కళ్యాణ వ్యాఖానము చేయబడునని



ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు తెలిపారు. శివరాత్రి పర్వదినమున ఉదయం శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకొన్న వారిలో స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కుమార్, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిక్ గుణరంజన్, జస్టిక్ హరిహరనాథ్‌శర్మ వేరు వేరుగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఆలయ అర్చకస్వాములు మరియు వేదపండితులు వేదఆశ్వీరవచనము చేయగా ఆలయ అధికారులు, స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి చిత్రపటము, ప్రసాదము అందజేసినారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితర ప్రముఖులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.మహాశివరాత్రి పర్వదినమున సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా సాయంత్రం గం.6.30 నుండి కాలశ్రీ డాన్స్ అకాడమీ, పెదకాకాని వారిచే కూచిపూడి నృత్యము, గం.7.00ల నుండి శ్రీ అభినయ కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, గుంటూరు వారిచే కూచిపూడి నృత్యము మొదల్కెన సాంస్కృతిక కార్యక్రమము భక్తులను రంజింపచేసినవి.దేవాలయమునకు వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు సూచనలు సిబ్బందికి సూచిస్తూ దేవాలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమర్ స్వయముగా పర్యవేక్షించినారు.శానిటేషన్ తదితర సౌకర్యాలపై ఆలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించినారు. క్యూలైనులు తర్వితగతిన నడిపి భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము చేయించినారు. ఉదయం గం.8.00 నుండి మూల విరాట్‌కు అభిషేకములు నిలుపుదల చేసి అభిషేక మండపము నందు భక్తులు అభిషేకములు జరిపించుకున్నారు. శ్రీ స్వామి వారి దర్శనార్ధము విచ్చేయు వృద్ధులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లులకు దేవస్థానము వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలము (యాగంటి అపార్ట్‌మెంట్) వద్ద నుండి ఆలయము వరకు ఉచితముగా వాహన సర్వీసును భక్తులు వినియోగించుకున్నారని ఆలయ ఉపకమీషనరు తెలిపారు.పెదకాకాని పోలీసు శాఖ వారు ఆలయ ప్రాంగణములో ప్రత్యేక విధులు నిర్వర్తించినారు. వైద్యశాఖ వారు ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఆలయ ప్రాంగణములో ఏర్పాటు చేసినారు. ఇతర శాఖల అధికారులు శివరాత్రి పర్వదినము భక్తులకు ఏ విధమైన అసౌకర్యము కలుగకుండా వారి శాఖల నుండి సహాయ సహకారములు అందించినారు.ఆలయమునకు విచ్చేసిన భక్తులకు దాతలు ఉచిత ప్రసాదములు అందజేసినారు. దేవస్థానము మరియు దాతల సహకారముతో అన్నప్రసాద వితరణ చేసినారు. గురువారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారములో భక్తులను అనుగ్రహించెదరని తెలిపినారు. సా॥ 4.00 లకు శ్రీ స్వామి వారి శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవము పంచ వాద్యములు, విశేష వేషధారణలతో విద్యుత్ దీపాలతో అత్యంత వైభవముగా జరుగునని తెలిపినారు అలాగే శుక్రవారము మధ్యాహ్నం గం.4.00 నుండి శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము అత్యంత వైభవోపేతముగా వివిధ శాఖల సహకారముతో నిర్వహించబడునని అధిక సంఖ్యలో భక్తులు తెప్పోత్సవములో పాల్గొన్ని జయప్రదం చేయవలసినదిగా ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. సం/-గోగినేని లీలాకుమార్ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

## నవాబుపేట్ మండల కేంద్రంలో ఘనంగా జరిపిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి 65వ జన్మదిన వేడుకలు..!!

### నిస్వార్థ సేవకుడు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి..!!
### నవాబుపేట్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సింగీతం చంద్రకాంత్..!!
### ఉత్తమ విద్యార్థులకు ప్రోసహక చెక్కుల పంపిణీ..!!
### బాలురహాస్టల్ విద్యార్థులకు పండ్ల పంపిణీ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): నవాబుపేట్ మండల కేంద్రంలోని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిస్వార్థ సేవకుడు అని నవాబుపేట్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సింగీతం చంద్రకాంత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ బుధవారం నవాబుపేట్ మండల కేంద్రంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్, జిల్లా ఎస్సీ సెల్ దళిత మోర్చా అధ్యక్షుడు బేగరి గాలయ్య, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఎంపీ జన్మదినన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలుర హాస్టల్ విద్యార్థులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలోనవాబుపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో చదువుతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహకరంగా 2500 చెక్కులను అందజేశారుఈ సందర్భంగా. జిల్లా కార్యదర్శి సారా జగన్ మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిస్వార్థ సేవకుడు అని అన్నారు. ప్రభుత్వం పాఠశాలలో స్వచ్ఛందంగా ఫర్నిచర్, బోర్లు, షోలు, ట్రైపిల్టులు, మూత్రశాలలు పరిశుభ్రం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు



తోడ్పాటు అందిస్తున్నారని కోటిపల్లి ప్రాజెక్టులో బోట్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. వారి కుటుంబం అంతా ప్రజాసేవలో ఉందని. అదే మార్గంలో ముందుకు సాగుతున్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి మరింత ఉన్నతంగా ఎదగాలని. ఆరోగ్యంగా ఉండాలని అంక్షాశించారు. జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు గాలయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, మల్లేశం, శివ ప్రసాద్, లక్ష్మణ్, రామచంద్రయ్య, బంద్ అయ్యా, వడ్ల నరసింహ చారి, భూచన్పల్లి పాండురంగారెడ్డి, వీర వసంతం, దుర్గయ్య, రవి, పాండు, విష్ణు, మున్నూరు మాణిక్యం, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శేఖర్ గోపాల్ గౌడ్, పోతురాజు శ్రీధర్, రవీందర్, శేఖర్, మహేందర్, శివ ప్రసాద్, గణపురం పద్మారావు, గోపాల్ రెడ్డి, మాణిక్యం, మరియు అదేవిధంగా వివిధ గ్రామాల ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పేరెంట్స్ ఆయా గ్రామాల బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నిరసన దీక్ష

### మాజీ ఎంపీపీ పై చర్యలు తీసుకొని వరకు దీక్షలు కొనసాగిస్తాం
### సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు




ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): పట్టణం మున్సిపాలిటీలోని బాబా కాలనీ ప్రధాన రహదారిని కబ్జా చేసిన మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పై అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే విజయరాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని బాబా కాలనీ టీఎన్జీవో భవన్ పక్కల 20 ఫీట్ల రోడ్డు కు అడ్డంగా నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా దౌర్జన్యంగా మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు భూ కబ్జాకు పాల్పడి రెండు షాపుల నిర్మాణం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని విజయరాములు ఆరోపించారు. అక్రమ నిర్మాణానికి వ్యతిరేకంగా గురువారం స్థానిక సాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా విజయ రాములు మాట్లాడుతూ న్యాయబద్ధంగా చట్ట ప్రకారం మున్సిపల్ కమిషనర్ టిపిఓ జిల్లా కలెక్టర్ కు విన్నపించిన అక్రమ నిర్మాణం ఆపడం లేదని,ఆపడానికి ప్రయత్నించిన దౌర్జన్యంగా దాడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రధానంగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ టిపిఓ నిర్లక్ష్య కారణమే తప్ప మరొకటి కాదన్నారు.ఇలాంటి నిర్లక్ష్యపు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ పట్టణంలో అనేక వెంచర్లలో 10% భూములను భూ కబ్జాదారులు ఇప్పటికే కబ్జా చేశారని అన్నారు.అందుకు సంబంధించి ఆర్.టి.ఐ యాక్ట్ ప్రకారం అడిగిన కమిషనర్ స్పందించడం లేదన్నారు. ఆత్మకూరు పట్టణ ప్రజలు వ్యాపారస్తులు యువకులు మేధావులు న్యాయవాదులు అందరూ ఆలోచించాలని కోరారు. ఈ భూకబ్జాదారులకు వ్యతిరేకంగా కలిసొచ్చే వామపక్ష పార్టీలు,లౌకిక శక్తులు ప్రజాసంఘాలు దళిత సంఘాలు స్వచ్ఛందంగా కలిసి వచ్చి మద్దతునిస్తూ ఈ పోరాటాన్ని కొనసాగించడం కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం అక్రమ నిర్మాణం ఆపే వరకు 10% భూములు వివరాలు ఇచ్చేవరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కామ్రేడ్ అబ్రహం,భాస్కర్, శ్యాంసుందర్,రవీందర్,నరసింహ శెట్టి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ స్టాలిన్ విహార్ శేఖర్ రాంచందర్ లక్ష్మినారాయణ సౌలు బాలస్వామి కుమార్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కే గీత, కృష్ణవేణి,పద్మ,మాసమ్మ,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి మండలంలోని కేసారం నుండి తోర్మామిడి 11 కిలోమీటర్ల ఆర్‌బి..రహదారిని రూ. 3.49 కోట్లతో జరిపే పునరుద్ధరణ పనులకు కల్ ఖోడ మరియు రావులపల్లి గ్రామాల వద్ద ఈరోజు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ .



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): మర్పల్లి మండల పరిధిలోనికల్ ఖోడ గ్రామంలో కేసారం నుండి తోర్మామిడి వరకు రూ. 1.62 కోట్ల రూపాయల వ్యయంతో, అదేవిధంగా రావులపల్లి గ్రామంలో కేసారం నుండి తోర్మామిడి వరకు రూ. 1.87 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ & బి..రోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్ అనంతరం రావులపల్లి గ్రామంలోని పార్వతీ సమేత పీతాంబరేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి పూజలు నిర్వహించిన సభాపతి ప్రసాద్ కుమార్. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ కి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించిన ఆలయ పూజారులు.తదుపరి వికారాబాద్ మండలం పులుసు మామిడి గ్రామంలో జరిగిన పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవానికి హాజరైన సభాపతి ప్రసాద్ కుమార్ .ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయిస్తున్నాను.గత బి ఆర్ యస్ ప్రభుత్వం పదేళ్ళలో నియోజకవర్గంలో రోడ్ల





అభివృద్ధికి నిధులు మంజూరు కాలేదు. ప్రతి రోడ్డు అద్వాన్నంగా తయారైంది. గుంతలతో వాహనదారులు అష్ట కష్టాలు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రోడ్లను బాగు చేయించడానికి నిధులను మంజూరు చేయిస్తున్నానని తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు, భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటింగ్ సరళిని పరిశీలన చేసిన రాష్ట్ర మంత్రి సత్యప్రసాద్




రేపల్లె. (జనం రిపోర్టర్ ):రేపల్లె నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓటింగ్ సరళిని గురువారం పరిశీలించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ . ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎటువంటి ఆంజనేయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారని అన్నారు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా విజయం ఎప్పుడో ఖాయమైందిఅని తెలియజేశారు.. మెజార్టీ ఎంత వస్తుందనేదే తేలాల్సి ఉంది మూడవ తేదీన మెజారిటీ తెలుస్తుందన్నారు.జగన్ రెడ్డి అసెంబ్లీలో ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉంది అని అసెంబ్లీకి రావడం జగన్ రెడ్డికి ఇష్టం లేదుఅన్నారు బడుగు బలహీన వర్గాలపైన అతనికి ఎటువంటి ప్రేమ లేదుఅనితెలియజేశారు.ప్రతిపక్ష నేత హోదా లేకున్నా వెంకయ్యనాయుడు, సుందరయ్య లాంటి నాయకులు ప్రజల కోసం అసెంబ్లీలో పోరాటం చేశారు అనిఅన్నారు ప్రజలివ్వని ప్రతిపక్ష హోదాను జగన్ కోరడం సరికాదుఅని అది వంశపారంపర్యంగా వచ్చేది కాదుఅని అన్నారుజగన్ రెడ్డికి ప్రజాబలం లేదు...ప్రజలపై మమకారం లేదు అని తేల్చి చెప్పారుజమిలీ ఎన్నికలే కాదు ఏ ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధిస్తుంది అని అన్నారురాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ఏమీలేదు. ఎవరు చేసిన పాపాలకు వారు అనుభవిస్తున్నారుఅనిమంత్రి అనగాని సత్యప్రసాద్ తేల్చి చెప్పారు మీరు వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు

# జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన బాపట్ల ఎస్పీ తుషార్ డూ డి

రేపల్లె. (జనం రిపోర్టర్ ):జిల్లా వ్యాప్తంగా సుడిగాలి పర్యటన నిర్వహిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్బాపట్ల పట్టణం, కర్లపాలెం, రేపల్లె పట్టణం, వేమూరు, అడవుల దీవి, వేమూరు లతో పాటు ఇతర పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలకు జిల్లాలోని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాలలోని 15 ప్రాంతాలలో 34 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 9 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అవి కర్లపాలెం, రేపల్లె, చుండూరు లలో ఉన్నాయన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించి అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా అనుకోని సమస్య తలెత్తితే వెంటనే చేరుకునే విధంగా 6 రూట్ మొబైల్ పార్టీలను, 6 స్ట్రైకింగ్ ఫోర్స్, 2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు...

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



అమరచింత(ధరూర్) (జనం రిపోర్టర్ ):ఇన్ఫినిటీ ఫిన్ క్రాఫ్ట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ మిషన్ ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ లో భాగంగా సంస్థ సీఈవో ఎండి ఫౌండర్ శ్రీకాంత్ రవల్కర్ ఆధ్వర్యంలో గురువారం గద్వాల జిల్లా, ధరూర్ మండలం కొండాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో



పదవ తరగతి చదువుతున్న విద్యారులకు పెన్నులు,నోట్ బుక్స్ స్టడీ ప్యాడులు, స్పెషల్ కిట్ 1,50,000 రూపాయల విలువ గల వస్తువులను అందజేశారు. పాఠశాల సిబ్బంది కొరకు కుర్చీలు, బీరువాలు, దూర ప్రాంతం నుంచి వచ్చే బాలికులకు పాద రక్షలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజనల్ సేల్స్ మేనేజర్ చాంద్ బాషా సీనియర్ స్లేస్ మేనేజర్ నాగరాజు, మౌలాలి ఆత్మకూర్ మేనేజర్ అనంద్ బ్రాంచ్ సిబ్బంది పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాద్యాయుల సిబ్బంది, గ్రామ పెద్దలు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బాపట్ల జిల్లాలో 74.31 శాతం పోలింగ్



రేపల్లె ,(జనం రిపోర్టర్ ):ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం జరిగిన కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో బాపట్ల జిల్లాకు సంబంధించిఓటింగ్ సరళిని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలియజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల, జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగినట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జె.వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం8 గంటలకు ప్రారంభమై నదన్నారు.ఉదయం 10 గంటలకు 9.77 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 29.29 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 51.60శాతం, సాయంత్రం4 గంటలకు 74.31 శాతంగా పోలింగ్ జరిగిందని ఆయన తెలియ జేశారు. చుండూరు మండలం లో ఉదయం10 గంటలకు 9.5శాతం మధ్యాహ్నం 12 గంటలకు 28.37 శాతం మధ్యాహ్నం 2 గంటలకు 50.55 శాతంగా సాయంత్రం4 గంటలకు72.87 శాతంగా నమోద యిందన్నారు. అమృతూరు మండలంలో ఉదయం 10 గంటలకు 9.91శాతంగా మధ్యాహ్నం12 గంటలకు 19.95 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 49.44 శాతంగా సాయంత్రం4 గంటలకు79.92 శాతం నమోదు అయిందన్నారు. వేమూరు మండలంలో ఉదయం10 గంటలకు 12.10శాతంగా మధ్యాహ్నం12 గంటలకు 17.20 శాతంగా మధ్యాహ్నం2గంటల కు 55.55 శాతంగా సాయంత్రం4 గంటల కు 73.78 శాతంగా నమోదు అయింద న్నారు. కొల్లూరు మండలంలో ఉదయం 10 గంటలకు 8.5 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 17.16 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 40.07 శాతంగా సాయంత్రం4 గంటలకు 72.45 శాతంగా నమోదు అయిందన్నారు. భట్టిప్రోలు మండలం లో ఉదయం10 గంటలకు 9.8శాతం గా మధ్యాహ్నం 12 గంటలకు 18.5శాతం గా మధ్యాహ్నం2 గంటలకు 47.28 శాతంగా సాయంత్రం 4 గంటలకు 75.45 శాతంగా నమోదు అయిందన్నారు. చెరుకుపల్లి మండలం లో ఉదయం10 గంటలకు 10.30 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 21.0 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 54.09 శాతంగా సాయంత్రం 4 గంటలకు 75.47 శాతంగా నమోదు అయిందన్నారు. నగరం మండలంలో ఉదయం 10 గంటల కు 8.58 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 17.80శాతం మధ్యాహ్నం 2 గంటల కు 45.58శాతంగా సాయంత్రం 4 గంటలకు71.63 శాతంగా నమోదు అయిందన్నారు. రేపల్లె మండలంలో ఉదయం 10 గంటల కు 10.75 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 18.94 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 50.17 శాతంగా సాయంత్రం 4 గంటలకు76.25 శాతంగా నమోదు అయిందన్నారు. నిజాంపట్నం మండలంలో ఉదయం 10 గంటలకు 8.82 శాతం గా మధ్యాహ్నం 12 గంటలకు16.33 శాతం గా మధ్యాహ్నం 2 గంటలకు 43.96 శాతం సాయంత్రం4 గంటలకు78.19శాతంగా నమోదు అయింద న్నారు. పిట్టవాని పాలెం మండలంలో ఉదయం 10 గంటల కు 11.17 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 20.10 శాతంగా మధ్యాహ్నం రెండు గంటలకు 52.03 శాతంగా సాయంత్రం 4 గంటలకు72.29 శాతంగా నమోదు అయిందన్నారు. కర్లపాలెం మండలంలో ఉదయం 10 గంటల కు 9.5శాతంగా మధ్యాహ్నం12 గంటలకు 23.17 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు55శాతం గా సాయంత్రం 4 గంటలకు77.50 శాతంగా నమోదు అయిందన్నారు. బాపట్ల మండలంలో ఉదయం10 గంటలకు 10.80 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 20.24 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 54.31 శాతంగా సాయంత్రం 4 గంటలకు 75.36 శాతంగా నమోదు అయిందన్నారు. బాపట్ల జిల్లా 12 మండలాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల మొత్తం 24వేల493 మందికాగా పోలైనవి 18వేల200, వీరిలో 11వేల736 మంది పురుషులు, 6వేల464మంది మహిళలు ఓటు హక్కును వినియోగించు కున్నారన్నారు.

## బాల బ్రహ్మేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా దేవాలయ ఫౌండర్ కల్వర్ రాజ్యలక్ష్మి



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తాతది కీర్తిశేషులు కలువ బసప్ప నిర్మించిన బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని 87 సంవత్సరాల కలువ రాజ్యలక్ష్మి అన్నారు. హైదరాబాదులో నివాసముంటున్న కల్వ రాజ్యలక్ష్మి వయసు సహకరించకున్నా తన తండ్రి కల్వ బసప్ప నిర్మించిన బాల బ్రహ్మేశ్వర దేవాలయం చూడటానికి తన కూతురు తో కలిసి గురువారం ఆత్మకూరుకు వచ్చింది. దేవాలయాన్ని చూసి ఆమె తన పాత



జ్ఞాపకాలను గుర్తుచేసుకోంది. ఈ క్రమంలో దేవాలయ నిర్మాణాన్ని గల కారణాలను స్థానిక విలేకరులకు తెలిపింది. తన తండ్రి క్రీస్తు శేషులు కల్వబసప్ప కూతురు ఒకటే కూతురని అన్నారు పట్టణంలోని ఇప్పుడు ఆరు ఎకరాల భూమిలో నిర్మాణంలో ఉన్న ఈ భూమిని తన తండ్రి కొనుగోలు చేశారని చెప్పారు. ఆరు ఎకరాల భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం చేశాడని అన్నారు. ఈ క్రమంలో ఒకరోజు భూమిని దున్నుతుండగా శివలింగం బయటపడింది అదే రోజు రాత్రి తన తండ్రికి శివయ్య కలలో కనిపించి ఇక్కడ తనను ప్రతిష్టించాలని కోరినట్టు ఆమె తెలిపింది తక్షణమే తన తండ్రి 19502లో ఇక్కడ శివలింగాన్ని ప్రశ్నించి దేవాలయాన్ని నిర్మించాలని తెలిపారు. దేవాలయానికి విరాళాలు వస్తున్న అభివృద్ధికి నోచుకోకపోవడం పై ఆమె విచారం వ్యక్తం చేశారు. ఈ భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఆమె ఆరోపించారు దేవాలయానికి వచ్చిన నిధులను దేవాలయానికి వినియోగించాలని ఆమె అర్చకులను కోరారు. ఇక్కడ కావలసిన వసతులను తన శక్తి మేరకు కల్పించేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ దేవాలయంలో తన తండ్రి జ్ఞాపకంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేస్తానని ఆమె తెలిపారు.

# ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం జరిగిన కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో బాపట్ల జిల్లాకు సంబంధించి

### ఓటింగ్ సరళిని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలియజేశారు



(జనం రిపోర్టర్ ):ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల, జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగినట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జె.వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం8 గంటలకు ప్రారంభమై నదన్నారు.ఉదయం 10 గంటలకు 9.77 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 29.29 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 51.60శాతం, సాయంత్రం4 గంటలకు 74.31 శాతంగా పోలింగ్ జరిగిందని ఆయన తెలియ జేశారు. చుండూరు మండలం లో ఉదయం10 గంటలకు 9.5శాతం మధ్యాహ్నం 12 గంటలకు 28.37 శాతం మధ్యాహ్నం 2 గంటలకు 50.55 శాతంగా సాయంత్రం4 గంటలకు72.87 శాతంగా నమోద యిందన్నారు. అమృతూరు మండలంలో ఉదయం 10 గంటలకు 9.91శాతంగా మధ్యాహ్నం12 గంటలకు 19.95 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 49.44 శాతంగా సాయంత్రం4 గంటలకు79.92 శాతం నమోదు అయిందన్నారు. వేమూరు మండలంలో ఉదయం10 గంటలకు 12.10శాతంగా మధ్యాహ్నం12 గంటలకు 17.20 శాతంగా మధ్యాహ్నం2గంటల కు 55.55 శాతంగా సాయంత్రం4 గంటల కు 73.78 శాతంగా నమోదు అయింద న్నారు. కొల్లూరు మండలంలో ఉదయం 10 గంటలకు 8.5 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 17.16 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 40.07 శాతంగా సాయంత్రం4 గంటలకు 72.45 శాతంగా నమోదు అయిందన్నారు. భట్టిప్రోలు మండలం లో ఉదయం10 గంటలకు 9.8శాతం గా మధ్యాహ్నం 12 గంటలకు 18.5శాతం గా మధ్యాహ్నం2 గంటలకు 47.28 శాతంగా సాయంత్రం 4 గంటలకు 75.45 శాతంగా నమోదు అయిందన్నారు. చెరుకుపల్లి మండలం లో ఉదయం10 గంటలకు 10.30 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 21.0 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 54.09 శాతంగా సాయంత్రం 4 గంటలకు 75.47 శాతంగా నమోదు అయిందన్నారు. నగరం మండలంలో ఉదయం 10 గంటల కు 8.58 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 17.80శాతం మధ్యాహ్నం 2 గంటల కు 45.58శాతంగా సాయంత్రం 4 గంటలకు71.63 శాతంగా నమోదు అయిందన్నారు. రేపల్లె మండలంలో ఉదయం 10 గంటల కు 10.75 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 18.94 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 50.17 శాతంగా సాయంత్రం 4 గంటలకు76.25 శాతంగా నమోదు అయిందన్నారు. నిజాంపట్నం మండలంలో ఉదయం 10 గంటలకు 8.82 శాతం గా మధ్యాహ్నం 12 గంటలకు16.33 శాతం గా మధ్యాహ్నం 2 గంటలకు 43.96 శాతం సాయంత్రం4 గంటలకు78.19శాతంగా నమోదు అయింద న్నారు. పిట్టవాని పాలెం మండలంలో ఉదయం 10 గంటల కు 11.17 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 20.10 శాతంగా మధ్యాహ్నం రెండు గంటలకు 52.03 శాతంగా సాయంత్రం 4 గంటలకు72.29 శాతంగా నమోదు అయిందన్నారు. కర్లపాలెం మండలంలో ఉదయం 10 గంటల కు 9.5శాతంగా మధ్యాహ్నం12 గంటలకు 23.17 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు55శాతం గా సాయంత్రం 4 గంటలకు77.50 శాతంగా నమోదు అయిందన్నారు. బాపట్ల మండలంలో ఉదయం10 గంటలకు 10.80 శాతంగా మధ్యాహ్నం 12 గంటలకు 20.24 శాతంగా మధ్యాహ్నం 2 గంటలకు 54.31 శాతంగా సాయంత్రం 4 గంటలకు 75.36 శాతంగా నమోదు అయిందన్నారు. బాపట్ల జిల్లా 12 మండలాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల మొత్తం 24వేల493 మందికాగా పోలైనవి 18వేల200, వీరిలో 11వేల736 మంది పురుషులు, 6వేల464మంది మహిళలు ఓటు హక్కును వినియోగించు కున్నారన్నారు.

## మహాశివరాత్రి పర్వదినమున కమనీయము శ్రీ స్వామి వారి కళ్యాణం



పెదకాకాని(జనం రిపోర్టర్ ):మహాశివరాత్రి పర్వదినమున శ్రీ స్వామి వారికి రాత్రి గం.10.30 నుండి ఏకాథ ద్రవ్యములతో లింగోద్భవ అభిషేకము నిర్వహించినారు. లింగోద్భవ అభిషేకము, గ్రామోత్సవ సేవలో శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. 12.00 లకు గజవాహనంపై గ్రామోత్సవము అనంతరము దేవాలయ ప్రాంగణములో ఎదుర్కోలోత్సవము అత్యంత కమనీయముగా వేడుకగా జరిగినది. రాత్రి గం.2.00 నుండి శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కళ్యాణము సుందరముగా వివిధ పుష్పములు, గజమాలలతో అలంకరించి ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక నందు అత్యంత వైభవోపేతముగా శ్రీ స్వామి వారి కళ్యాణము అర్చకస్వాములు నిర్వహించినారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని శ్రీ స్వామి వారి కళ్యాణమును వీక్షించినారు. ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారిచే కళ్యాణ వ్యాఖానము చేసినారు. కళ్యాణోత్సవము అనంతరము గ్రామోత్సము నిర్వహించినారు. భక్తులకు శ్రీస్వామి వారి కళ్యాణ అక్షింతలు, లడ్డు ప్రసాదమును పంపిణీ చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దివ్య రథోత్సవముశ్రీ అన్నపూర్ణదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములలో భాగముగా గురువారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకారములో భక్తులను అనుగ్రహించినారు. ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, పంచహారతులు, నిత్యోపాసన, గ్రామబలిహరణ గం. 9.00 లకు శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకము జరిగినవి. నంది వాహనముపై గ్రామోత్సవము మేళతాళముల నడుమ అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామెత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములలో భాగముగా సా౹౹ 5.00ల నుండి ఆలయ బలిహరణ, రథోత్సవ బలిహరణ జరిగినవి. శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవము ప్రత్యేక పూల అలంకరణతో మేళతాళములు, బ్యాండ్ మేళము మధ్య శ్రీ ఆసుకోళ్ళ సాంబయ్య, సత్తెనపల్లి వారిచే వీరభద్రుని పళ్ళెం, శ్రీ మురళీకృష్ణ కోలాట భజన సమాజము, పెదకూరపాడు వారిచే కోలాటము,ప్రత్యేక ప్రదర్శన నడుమ అత్యంత వైభవోపేతముగా రథోత్సవము జరిగింది. రథోత్సవము వెంట కోటాట ప్రదర్శన భక్తులను అకట్టుకున్నది. పెదకాకాని గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారి దివ్య రథోత్సవమున శ్రీ స్వామి, అమ్మవార్లను విశేషముగా భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారని ఆలయ



ఉపకమీషనరు శ్రీ దాసర శ్రీరామ వరప్రసాదరావు, దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ శ్రీ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు తెలిపారు.శుక్రవారము శ్రీ స్వామి, అమ్మ వార్ల తెప్పోత్సవముశు క్రవారము మధ్యాహ్నం గం. 4.00 నుండి శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము అత్యంత వైభోవోపేతముగా వివిధ శాఖల సహకారముతో మంచి నీటి చెరువు నందు నిర్వహించబడునని, కావున అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు శ్రీ స్వామి, అమ్మవార్ల తెప్పొత్సము నందు పాల్గోన్ని కార్యక్రమము జయప్రదం చేయవలసినదిగా ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. తెప్పోత్సవము నందు సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేసినారు. సం/-గోగినేని లీలాకుమార్ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

## శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



రేపల్లె (జనం రిపోర్టర్ ):మండలంలోని ఆరవపల్లి లో వేంచేసియున శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలలో భక్తుల నుంచి వచ్చిన కానుకలను గురువారం లెక్కించారు. హుండీ లెక్కింపులో గత సంవత్సరం కంటే రూ 27,046 రూపాయలు అధికంగా వచ్చాయని ఆలయ కార్యనిర్వాణాధికారి వెంకట అప్పలాచార్యులు తెలిపారు. ఈ మేరకు తిరునాళ్ల మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు తోడ్పాటునందించిన ఉద్యోగులకు సిబ్బందికి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కరీంనగర్ జిల్లా పోలింగ్ రిపోర్ట్



గ్రాడ్యుయేట్స్ కరీంనగర్ జిల్లాలో (జనం రిపోర్టర్ ):గ్రాడ్యుయేట్ పురుషుల ఓటర్లు 42,806, మహిళా ఓటర్లు 28,739, మొత్తం 71,545 మంది ఓటర్లు ఉండగా 28,012 మంది పురుషుల ఓటర్లు, 18,235 మంది మహిళా ఓటర్లు, మొత్తం 46,247 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల పోలింగ్ శాతం 64.64 గా నమోదయింది.టీచర్స్ కరీంనగర్ జిల్లాలో 2663 మంది పురుషుల ఓటర్లు, 1642 మంది మహిళా ఓటర్లు, మొత్తం 4305 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. 2409 మంది పురుష ఓటర్లు, 1462 మంది మహిళా ఓటర్లు, మొత్తం 3871 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ శాతం 89.92 గా నమోదయింది.ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య నవాబుపేట్ మండల నాయకులు..!!

## ముగిసిన శివరాత్రి ప్రత్యేక హెూమాలు



మొగల్తూరు (జనం రిపోర్టర్ ): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మొగల్తూరుకు చెందిన శ్రీ ఆత్రేయ జ్యోతిషాలయం పండితులు కిలాంబి బద్రి నారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక హెూమాలు గురువారం రాత్రితో ముగిశాయి. శివరాత్రిని పురస్కరించుకొని గత మూడు రోజులుగా నవగ్రహారాధన, శనైశ్వర హవనము, శ్రీ ఆంజనేయ సహస్ర నామ హవనము, ఆకులు, అరటిపండ్లతో పూజ, శ్రీ రామచంద్ర అష్టోత్తర హవనములు,సకలభువన సంరక్షణ విచక్షణానుగ్రహ స్వరూపుడు శ్రమన్మహదేవదేవుడు శ్రీ పరమేశ్వరునికి అభిషేకములు, ధన్వంతరీ హవనము, సంతాన గోపాలకృష్ణ హవనము ప్రదోషకాల అభిషేకములు ఘనంగా జరిగాయి. ఈ ప్రత్యేక హెూమాలలో పలువురు ప్రముఖులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య నవాబుపేట్ మండల నాయకులు..!!

### పిఎసిఎస్ ఛైర్మన్, పోలీస్ రాంరెడ్డి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాథోడ్ గీత సింగ్...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట(జనం రిపోర్టర్ ): ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారి ని దర్శించుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య..వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాథోడ్ గీత సింగ్, పిఎసిఎస్ ఛైర్మన్ పోలీస్ రామిరెడ్డి వారి కమిటీ సభ్యులు. మహా శివరాత్రి సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలందరూ సంతోషంగా ఉండాలని శివరాత్రి పండుగ శుభ సందర్భంగా మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాథోడ్ గీత సింగ్, పిఎసిఎస్ ఛైర్మన్ పోలీస్



రామిరెడ్డి వారి కమిటీ సభ్యులు హాజరై పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామ ప్రజలందరూ రైతు సోదరులందరూ సుఖ సంతోషాలతో ఉండి పంటలు పండించుకొని ఆదర్శంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు కందడ నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పోలీస్ బలవంత రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. కందడ నరసింహారెడ్డి, మమ్మద్ ఖదీర్, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, కౌకుంట్ల వెంకటేశం, మహేందర్ రెడ్డి, బాల్రాజ్, కావలి అంజయ్య, కిష్టయ్య, యావపూర్ బుచ్చయ్య, నరసింహారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి ముకుంద రెడ్డి,

## నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామ ప్రజలకు మహా శివరాత్రి శుభ అభినందనలు తెలిపిన నవాబుపేట్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సంగీతం చంద్రకాంత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్(జనం రిపోర్టర్ ): శివరాత్రి పండగ శుభ సందర్భంగా నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలందరికీ పేరుపేరునా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సంగీతం చంద్రకాంత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆధీనంలో తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన నిధులలో గ్రామాలను ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ ఆధీనంలో ఉన్నటువంటి నాయకులను గ్రామాలలో సర్పంచులను ఎంపీటీసీలను బిజెపి పార్టీ నుండి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అందుకు స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామం పంచాయతీలో బిజెపి పార్టీని ముందుకు తీసుకు వస్తామని పార్టీ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు.

## శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు



రేపల్లె (జనం రిపోర్టర్ ):మండలంలోని ఆరవపల్లి లో వేంచేసియున శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలలో భక్తుల నుంచి వచ్చిన కానుకలను గురువారం లెక్కించారు. హుండీ లెక్కింపులో గత సంవత్సరం కంటే రూ 27,046 రూపాయలు అధికంగా వచ్చాయని ఆలయ కార్యనిర్వాణాధికారి వెంకట అప్పలాచార్యులు తెలిపారు. ఈ మేరకు తిరునాళ్ల మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు తోడ్పాటునందించిన ఉద్యోగులకు సిబ్బందికి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు
## కూటమి ప్రచారంతో పెరిగిన పోలింగ్ శాతం
## గెలుపుపై ఆశాభావం వ్యక్తం చేసిన కూటమి నేతలు



రేపల్లె ,(జనం రిపోర్టర్ ):ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రకాశం మున్సిపల్ హై స్కూల్ లో ఉదయం 8 గంటల నుండే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. రెవిన్యూ, పోలీస్ సిబ్బంది ఓటర్లకు అసౌకర్యం కలగకుడా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత, క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. కేంద్రాల వద్ద మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, డి.ఎస్.పి సాంబశివరావు పర్యవేక్షిస్తూ ఓటర్లకు సూచనలు చేశారు. మధ్యాహ్నం 12 గంటల సమయానికి 25 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఓటింగ్ సరళి పెరిగి 50 శాతానికి చేరుకుంది. దూర ప్రాంతాలలో ఉద్యోగాలు చేసుకుంటున్న గ్రాడ్యుయేట్ అభ్యర్థుల సైతం ఓటు హక్కును ఉపయోగించుకునేందుకు సుదూర ప్రాంతాల నుండి పోలింగ్ కేంద్రానికి వచ్చారు. నియోజకవర్గంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనల మేరకు పార్టీ శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికలకు విశేషమైన కృషి చేశారు. అనగాని పిలుపుమేరకు మంత్రి సోదరులు శివప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి శ్రేణులు ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి, పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను తీసుకువచ్చేంత వరకు సమైక్యంగా పనిచేశారు. కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించారు. ప్రస్తుత పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఓటర్లలో అత్యధికంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ వైపే మొగ్గు చూపిస్తున్నారని బహిరంగంగా చర్చిస్తున్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి గ్రాడ్యుయేటరు అభివృద్ధికి పట్టం కట్టేలా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని పలువురు నాయకులు తెలిపారు. గత ఎమ్మెల్సీ ఎన్నికలను పోల్చితే ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్సాహ భరితంగా కొనసాగాయి. ఓటర్లు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. మొత్తం రేపల్లె పట్టణంలో 3331 ఉండగా 2412 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ సరళిని గమనించిన కూటమి నేతలు... ఆలపాటి విజయ తధ్యమని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ ప్రగతి మత్స్యకర్మిక సేవాసమితి, వ్యవస్థ పాక అధ్యక్షులు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ కి చిరు సన్మానం.....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 27. తెలంగాణ ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ మొదటిసారి కల్వచర్ల లోని మా స్వగృహానికి వచ్చిన సందర్భంగా ఆయన ముదిరాజ్ జాతి కోసం చేస్తున్నటువంటి పోరాటాలను, స్ఫూర్తిని తీసుకుని మీరు ఇలాగే ముదిరాజ్ కోసం మునుముందు పోరాటాలు చేసి జాతి సమైక్యతకు తోడ్పడి, రాజకీయ ఎదుగుదలకు కృషి చేయాలని కోరుతూ, "వడ్డించే వాడు మనవాడై ఎబంతిలో ఉన్న కడుపు నిండా భోజనం దొరుకుతుంది" అని ఈ దిశగా జాతిని నడిపించాలని కొరుతు శాలువా, ప్రశంస పత్రంతో సన్మానం చేసి పెద్దపెల్లి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర పుస్తకాన్ని అందజేసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సామాజిక కార్యకర్త సాహితీవేత్త నూనె రాజేశం ముదిరాజ్, తెలంగాణ ఉద్యమ కారుల పోరం రామగిరి మండల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరి, జిల్లా నాయకులు సాగర్ల రమేష్ ముదిరాజ్, మన నాయకులు సంగసంకర్త, కార్యధిక్ష పరులు ముదిరాజ్ హక్కుల పరిరక్షణకై నిష్పక్ష నీకాసైనా ఉద్యమ కారులు, తెలంగాణ ప్రగతి మత్స్యకర్మిక సేవాసమితి వ్యవస్థ పాక అధ్యక్షులు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ కి చిరు సన్మానం చేసిన పుణ్యదంపతులకు, జిల్లా నాయకులు సెగర్ల రమేష్ ముదిరాజ్ కు మహాశివ రాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించిన ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కారుపకాల రమేష్ ముదిరాజ్, కొలిపాక లక్ష్మి నర్సయ్య, శ్రీమతి శ్రీ బండి రమాదేవి, ముదిరాజ్, కాలేవేనా రవి మూదిరాజ్, సహచర ముదిరాజ్ నాయాకులు.

## అలరించిన ఉప్పూడి గ్రామ ప్రజల ప్రభ



రేపల్లె ,(జనం రిపోర్టర్ ):మండలంలోని అరవపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాల మహోత్సవం వైభవంగా ముగిసింది. ఉప్పూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు అల్లం శెట్టి నరేష్, అల్లం శెట్టి సతీష్ ప్రత్యేకంగా తయారుచేసిన ప్రభ అందర్నీ ఆకర్షించింది సుమారు 60 అడుగుల ఎత్తు ఉన్న ప్రభను ఉప్పూడి గ్రామం నుంచి ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి చేరుకొని భక్తులకు ఆహ్లాదాన్ని కల్పించింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవ సందర్భంగా ఉప్పూడి గ్రామం నుండి ప్రభను తీసుకురావటం జరుగుతుందన్నారు.ఈ మేరకు భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇప్పుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు...

### ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు...
### క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 27. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 108 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ , గోదావరిఖని లోని సే క్రెడ్ హార్ట్ స్కూల్, మంచిర్యాల జోన్ పరిధిలో లక్షెట్టిపేట లోని జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 560 మందితొ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యత్మక ప్రాంతాలలో ఇలాంటి అవాంఛనియా లేకుండా ముందస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పట్టిస్తా భద్రత, రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు.సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గొడవరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, లక్షెట్టి పేట్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

## ఫలించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ బి జనక్ ప్రసాద్ గారు కృషి...

### ఇక నుంచి ఆఫీసుల చుట్టూ తిరగడం రద్దు హాస్పిటల్ నుండే డైరెక్ట్ రిఫెరల్...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 27. అత్యవసరంగా హాస్పిటల్ చేరిన ఉద్యోగి లేక అతని బందువుల ఆరోగ్య పరిస్తితి ఆందోళనకరంగా మారిన పరిస్థితుల్లో, మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ హాస్పిటల్ కు రెఫరల్ చేసే సందర్భంలో ఉద్యోగి పనిచేసే చోట నుండి రెఫరల్ ఫోటోలతో కూడిన అప్లికేషన్ పై మేనేజర్, వెల్ఫేర్ ఆఫీసర్ సంతకాలు తీసుకురావడంలో ఎంతో విలువైన సమయం మించిపోయి హాస్పిటల్లో పేషెంట్ యొక్క పరిస్థితి విషమంగా మారి ప్రాణాలను సైతం కొల్పోతున్నందున ఈ పరిస్థితి మారాలని, ఈ ఆదునిక కాలంలో కూడా ఇంకా పేపర్ల పై సంతకాలు పెట్టే పరిస్థితి మారాలంటే ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ సింగరేణి సి ఎం డి కి ,డైరెక్టర్లకు వివరించి, విన్నవించిన కారణంగా ఎట్టకేలకు పేపర్లోతో సంబంధం లేకుండా హాస్పిటల్ నుండే నేరుగా రెఫరల్ చేయుటకు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు యాజమాన్యంతో, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ సంప్రదింపులు చేస్తూ కార్మికుల శ్రేయస్సుకై ఐఎన్టియుసి పాటుపడుతుందని మరోసారి రుజువైంది. ఈ సదుపాయం కల్పించడంలో కీలక పాత్ర వహించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ కి సింగరేణి సమస్త ఉద్యోగుల తరుపున ధన్యవాదాలు. ఈ ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి సి ఎం డి కి కృజ్ఞతలు తెలియజేస్తున్నాం ఆని తెలిపారు.

## ఏలేశ్వరం మండలంలో ప్రశాంతంగా సాగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియ



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):కాకినాడజిల్లా పత్తిపాడు నియోజకవర్గ ఏలేశ్వరం మండలం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.ఏలేశ్వరం మండలములో మూడు పోలింగ్ కేంద్రాలలో మొత్తం1929వాటర్లకు గాను1442 మంది గ్రాడియేట్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా74.75% శాతం ఓటింగ్ నమోదు కాగా అత్యధికముగా16వ బూత్ నందు 76.33% 18వ బూత్ నందు 75.52%17.వ బూత్ నందు 72.19శాతం నమోదైనది. దీనిలో అత్యధికంగా పురుషులు 942 మంది ఓటు హక్కు వినియోగించుకోగా మహిళల 500 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఉదయం 7 గంటలకు ప్రారంభమైనది ఎమ్మెల్యే ఓరుపుల సత్య ప్రభ రాజా తమ ఓటు హక్కును వినియోగించుకుని అధికారులకు తగు జాగ్రత్తలు పాటించమని వివరించడం జరిగింది ఓటింగ్ ప్రక్రియసాయంత్రం 4గంటలు వరకూ కొనసాగింది. స్థానిక ఎమ్మార్వో కుసరాజు,



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూరెవిన్యూ అధికారులకు తగుసూచనలు జారీ చేశారు.ప్రత్తిపాడుసర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు సూచనల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరరావు పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఆరోగ్య సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద తమ విధులు నిర్వర్తించారు. పలువురు ప్రముఖులు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు..

## ఎమ్మెల్యే ఆదేశాలతో బాధితురాలుకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 27. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ కి చెందిన కావ్యాంజలి,24 సంవత్సరాల యువతి గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లై చేసుకోగా, అప్పటి నాయకుల నిర్లక్ష్యంతో బాధితురాలు కావ్యాంజలి కి చెక్కు రావడానికి ఆలస్యం కావడంతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కావ్యాంజలి గురించి తెలుపగానే,వెంటనే హైదరాబాద్ లోని సీఎం రిలీఫ్ ఫండ్ ఆఫీస్ అధికారులతో,ఫోన్ లో మాట్లాడి చెక్ ను రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు తెప్పియడం జరిగింది. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు గురువారం మడిపెల్లి మల్లేష్ బాధితురాలు కావ్యాంజలి కి చెక్ ను అందజేశారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ....కావ్యంజలి,గొంతు ఇన్ఫెక్షన్ కావడంతో మెరుగైన వైద్యం కోసం హాస్పటల్లో వైద్యం చేసుకోని ఆర్థికంగా చితికెలపడి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకుంటే, గత పాలకుల నిర్లక్ష్యం తో కావ్యంజలి చెక్ రావడం జాప్యం జరిగిందని, రాజ్ ఠాకూర్ కు తెలుపగానే వెంటనే స్పందించి కావ్యాంజలికి సంబంధించిన చెక్ తెప్పించి, నా ద్వారా బాధిత యువతికి చెక్ అందజేయాలని ఆదేశాలు ఇవ్వడంతో చెక్ అందజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ తెలిపారు ఈ సందర్భంగా బాధితురాలు తరపున, రెండోవ డివిజన్ ప్రజల తరపున రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో.రెండోవ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జి గుర్రాల మల్లేష్ యాదవ్, చెందు,తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ ఫుట్వేర్ షోరూం ప్రారంభోత్సవం



గుంటూరు(జనం రిపోర్టర్ ):గుంటూరులోని ఆరండల్ పేట 5/2 లో నూతనంగా ఈరోజు ఝాన్సీ ఫుట్వేర్ షోరూం ప్రారంభించారు. ఈ సందర్భంగా షో రూమ్ మేనేజింగ్ పార్ట్నర్స్ వెంకటేశ్వర్లు సింగు, సాంబశివరావు సింగు మాట్లాడుతూ ,గుంటూరు నగర ప్రజలకు అది తక్కువ ధరలలో, క్వాలిటీ మెయింటెన్స్ తో గుంటూరు నగర ప్రజలందరికి అందించాలనే లక్ష్యంతో అన్ని కంపెనీల ఫుట్వేర్ ఐటమ్స్ అతి తక్కువ రేట్ లకు అందించాలని ఉద్దేశంతో, ప్రారంభోత్సవ సందర్భంగా 10% డిస్కౌంట్తో ఆఫరిస్తున్నామని అలాగే వికేసి ప్రైడ్, పారగాన్, ఇన్ను, బాట, అన్ని కంపెనీల బ్రాండ్లన్నీ సరసమైన ధరలతో పాటు వారంటీ, గ్యారెంటీ ఇస్తున్నామని గుంటూరు నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంధువులు, స్నేహితులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




## ఏడుపాయల వన దుర్గభవానిదర్శించుకున్న చేవెళ్ల శాసనసభ్యులు కాలేయాదయ్య..!!
## నవాబుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): చేవెళ్ల నియోజకవర్గం లోని ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం ఏడుపాయల దుర్గ భవాని దేవాలయానికి వెళ్లిఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు, ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారుఈ సందర్భంగా శాసనసభ్యులు కాలె యాదయ్య మాట్లాడుతూ వనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని, చేవెళ్ల నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలీస్ బలవంత్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, మండల సీనియర్ నాయకుడు కందాడ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కందాడ నరసింహారెడ్డి, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఖదీర్, బాల్రాజ్, మహేందర్ రెడ్డి, లింగయ్య, వెంకటేశం, సీనియర్ నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





## వెల్లువిరిసిన మతసామ్రస్యత
## సబ్ టైటిల్మహాశివరాత్రి సందర్భంగా
## భక్తులకు ముస్లిం సోదరుల అన్న ప్రసాద వితరణ



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):మతాలు, కులాలు అంటూ మాటల యుద్ధాలు రోజూ టీవీలోనూ పేపర్లలోనూ చూస్తేనే ఉన్నాం ,జనాన్ని కులాలు, మతాలు, అనే పేరుతో విడి విడిగాచూస్తూనే ఉన్నాం. జనం అంతా అలా ఉన్నారా అంటే అస్సలు లేరు. మనిషి మనిషిగా దేవుళ్లు అంతా ఒక్కటే అన్న భావనతోనూ ఉన్నారు. మతాలు వేరయినా దేవుడు ఒక్కడే. పూజించే విధానం వేరైనా ప్రార్ధన ఒక్కటే. ఎవరు తిన్నా ఆ అన్నమే, ఎవరు తాగినా ఆ నీళ్లే, మంచి మనసు ఉండాలి కానీ,స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన ఏలేశ్వరం పట్టణంలో జరగడం విశేషం. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలేశ్వరం పట్టణంలో భక్తులకు పట్టణంలోని ముస్లిం సోదరులు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి కి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందించి గొప్ప మనస్సు చాటుకున్నారు.ముస్లిం సోదరులు భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరిస్తుంటే, సాక్షాత్తు పరమశివుడు తీసుకున్నట్లుగా సంతోషిస్తున్నారు.ముస్లిం సోదరులు , భక్తుల కోసం స్వయంగా ఆహారాన్ని తయారు చేశారు. ఎంతో నిష్ఠగా దగ్గరుండి అన్ని తయారు చేయించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ, ఎవరి భక్తి వాళ్లకు గొప్పగా ఉంటుంది, ఆ దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని, ఎవరి నమ్మకం వాళ్లది అని చెప్పుకొచ్చారు.హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే తప్ప. మనసుకు కాదని, అందరం ఒక్కటేనని,అందరి దేవుడు ఒక్కడేనని, శివరాత్రి రోజు భక్తులకు సేవ చేయడం సంతృప్తిని ఇచ్చిందని వారు చెప్పుకొచ్చారు. కుల మతాలకు అతీతంగా ప్రసాద వితరణ ఏర్పాటు చేసి, మతసామరస్యాన్ని చాటిన ముస్లిం సోదరులను భక్తులు ఆశీర్వదించారు. పట్టణంలో ఇలాంటి మంచి సామరస్య వాతావరణం ఎల్లప్పుడూ ఉండాలంటూ ఏలేశ్వరం పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## మహా శివరాత్రి పర్వదినాన బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో మహా అన్నదాన

### సబ్ టైటిల్‌అన్నదాన వితరణ ప్రారంభించిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు



ఏలేశ్వరం(జనం రిపోర్టర్ ):మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేలాది మంది భక్తులు కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయితీలో ఉన్న ఏలేరు నదిలో పవిత్ర స్నానమాచరించి దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన రాజరాజేశ్వరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పవిత్ర స్నానమాచరించడానికి వచ్చిన భక్తులకు 17వ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి వెంకటరమణమ్మ ప్రోత్సాహంతో 3వ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్,బదిరెడ్డి వెంకన్నబాబు ఆధ్వర్యంలో సుమారు 4000 మంది భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఈ కార్యక్రమానికి




ముఖ్యఅతిథిగా హాజరై ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.ముందుగా బదిరెడ్డి గోవింద్ నివాసానికి వచ్చిన వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబుకి ఆయన అనుచరులతో ఘన స్వాగతం పలికి ఘన సన్మానం చేసి ఫొటో జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు యువ నాయకులు బదిరెడ్డి గోవింద్ చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి పలువురు వైసీపీ నాయకులు విచ్చేసి ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శిడగం వెంకటేశ్వరరావు,దలే కిషోర్,జువ్విన వీర్రాజు,సుంకర రాంబాబు,సామంతుల సూర్యకుమార్,కోరాడ ప్రసాద్, వాగు బలరాం,చౌదరి రాంబాబు,రెడ్డి నాగు,లోగీసు శేఖర్,సిరిపిరపు రాజేష్,గొల్లపల్లి సురేష్,గుడాల వెంకటరత్నం,దలే చిట్టిబాబు,శేరు కృష్ణ,సఖిరెడ్డి బుజ్జి,భీశెట్టి రాజా,దత్తి రాజా,గొంతిరెడ్డి సతీష్,శ్రవణ్, ఈపి రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎలక్షన్




వేలేరుపాడు (జనం రిపోర్టర్ ): వేలేరుపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి, మండల వ్యాప్తంగా నూట తొంబై ఎనిమిది ఓట్లు ఉండగా, దీనిలో నూటా అరవైఒక్కమంది ఓటు హక్కు వినియోగించుకున్నారు, పురుషులు నూటాపది, మహిళా ఓటర్లు యాభై ఒకటి గా వినియోగించుకున్నారు. 83.1 శాతం పోలింగ్ నమోదు ఐనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు

## కేకాతి క్రాస్ లో రెండు కార్లు ఢీకొన్న షిఫ్ట్ డిజైర్ టాటా నెక్సన్





గుడిబండ (జనం రిపోర్టర్ ):మండల పరిధిలోని కేకాతి క్రాస్ నందు గురువారం సాయంత్రం అమరాపురం నుంచి హిందూపురం పోతున్న2112 స్విఫ్ట్ డిజైర్ కేకాతి క్రాస్ నందు రెండు బైకులు తప్పించబోయి 1037 టాటా నెక్సన్ కారుని ఢీకొట్టింది టాటా నెక్సన్ కారు హిందూపురం నుంచి వస్తున్న కారు బ్రేక్ వేయడంతో ఎవరికి ఎటువంటి అపాయం కలగలేదు అని పోలీసులు తెలిపారు

## : రానున్న వేసవి కాలంలో రామగుండం నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు...రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 27. గత పాలకుల అసమర్థ నిర్ణయాల వల్ల వేసవి కాలం రాకముందే రామగుండం నియోజకవర్గంలోని గోదావరి నదిలో నీరు లేక దాదాపుగా పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఏర్పడిన తరుణంలో, గురువారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి



సంస్థ సహకారంతో గోదావరి నదిలో ప్రోక్లైన్ ను స్వయంగా నడిపి, ఇసుక మేటలు తోడి పనులను ప్రారంభించి సంబంధిత అధికారులకు అవసరమగు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే తో పాటు సింగరేణి సంస్థ ఆర్జి-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, తాజా మాజీ కార్పొరేటర్ పెద్దల్లి ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు గఫూర్ నజీమ్, ముబీన్, ప్రవీణ్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## క్షౌరవృత్తిదారుల ఆధ్వర్యంలో మాసంఘం మాఅభివృద్ధి సదస్సు

### రంపచోడవరంలో జరిగే సభను జయప్రదం చేయండి



రాజవొమ్మంగి(జనం రిపోర్టర్ )::అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గాంధీ బొమ్మ సెంటర్లో బీసీ కమ్యూనిటీ హాల్లో గురువారం క్షౌరవృత్తిదారులు సంఘ టౌన్ ప్రెసిడెంట్ కొరువాడ త్రిమూర్తులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 7వ తేదీ శుక్రవారం అల్లూరి జిల్లా రంపచోడవరంలో జరిగే 11 మండలాల క్షౌరవృత్తిదారుల సంఘం సభ్యులు డివిజన్ సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం క్షౌరవృత్తిదారుల సంఘం కన్వీనర్ తాటితూరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తరతరాలుగా క్షౌరవృత్తి,చేతి వృత్తులు నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారి బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే లాగ ఉందని ప్రభుత్వం స్పందించి వృత్తిదారులందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో తాటితూరి అప్పారావు,మణికంఠ,తేజ,మురళి,మృత్యుంజయ మోహన్,శివ,కరాసు అప్పారావు,లోవరాజు,ఎర్రవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## అశ్వారావుపేటలో స్పందన మైక్రో ఫైనాన్స్ ఏజెంట్ల అరాచకం

### ఇంట్లోకి ప్రవేశించి కుర్చీ తో దాడికి ప్రయత్నం

త్రోపులాటలో విరిగిన కుర్చీలు పోలీసులకు ఫిర్యాదు.



అశ్వారావుపేట(జనం రిపోర్టర్ ): అశ్వారావుపేట పట్టణంలో జంగారెడ్డిగూడెంకు చెందిన స్పందన మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు అరాచకం సృష్టించి కుర్చీలతో దాడికి ప్రయత్నించారని అశ్వారావుపేట పట్టణానికి చెందిన మహమ్మద్ మౌలాన్ బి వాపోయారు. జంగారెడ్డిగూడెం కు చెందిన స్పందన మైక్రో ఫైనాన్స్ వద్ద రెండు దఫాలుగా 80 వేలు లోను తీసుకోవడం జరిగిందని, ప్రతినెలా వాయిదాలను చెల్లిస్తూ ఇప్పటికి 18 వాయిదాలు చెల్లించామని, మార్చి నెల రావడంతో ఇన్కమ్ టాక్స్ చెల్లించడంతో, ఈనెల వాయిదా చెల్లించలేకపోయామని, కొంత గడువు కావాలని కోరడం జరిగిందని, అయినా స్పందన మైక్రో ఫైనాన్స్ కు



చెందిన ఏజెంట్లు దిలీప్, అయ్యప్ప లు మా ఇంటి పైకి వచ్చి నోటికి వచ్చినట్లుగా దుర్భాషలాడుతూ మర్యాద లేకుండా మాట్లాడి మమ్ములను అగౌరవపరచడమే కాకుండా మా ఇంటి వద్ద ఉన్న కుర్చీతో నా భర్త మహమ్మద్ హుస్సేన్ పై దాడి చేయడానికి ప్రయత్నించారని, ఈ ప్రయత్నంలో మా కుర్చీలు సామాన్లు పగిలిపోయాయని, ఎంత వారించినా వినకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేశారని కుటుంబ సభ్యులు మీడియా ముందు వాపోయారు. వెంటనే పోలీస్ సహాయం కోసం 100 నెంబర్ కు డయల్ చేశామని, పోలీసులు కూడా సరైన సమయానికి రాకుండా వచ్చేవరకు వీడియో తీసి ఉంచాలని సలహా చెప్పటం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని దుర్భాషలాడి దాడికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు మీడియా ద్వారా పోలీసు అధికారులను కోరారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాశీ విశ్వనాధేశ్వరుని కృపతో మహాశివరాత్రి అన్నదాన సేవా కార్యక్రమం



**పొదిలి** (జనం రిపోర్టర్ ):మహాశివరాత్రి సందర్భంగా శ్రీ వెంకయ్య స్వామి గుడిలో వెలసిన కాశీ విశ్వనాధేశ్వరుని ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ తరపున మహాదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. భక్తుల మన్ననలు పొందుతూ, ఈ ఉత్సవాల్లో ప్రత్యేకంగా శివ కళ్యాణం ఘనంగా జరిగింది.శివభక్తుల సేవలో భాగంగా, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ పక్షాన ఈరోజు పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ ప్రాంతంలో నిరుపేదలకు అన్నదానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ మహాదానం ద్వారా ఎంతో మంది ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించగలిగామని, ఇది శివుని కృపతో సాధ్యమైందని నిర్వాహకులు పేర్కొన్నారు.భక్తుల సేవే శివుని సేవ అనే నినాదంతో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించింది. కాశీ విశ్వనాధేశ్వరుని కృపతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆశిస్తూ, ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.

## శివరాత్రి సందర్భంగా గోసేవా:

### దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వినూత్న కార్యక్రమం



ఫిబ్రవరి(జనం రిపోర్టర్ ):మహాశివరాత్రి అనేది భక్తులకు పవిత్రమైన పర్వదినం. ఈ రోజు శివుని భక్తులు ఉపవాసం ఉండటం, అభిషేకాలు చేయడం, జాగరణం పాటించడం వంటి ధార్మిక కార్యాచరణలలో పాల్గొంటారు. దేవాలయాలు శివనామస్మరణతో మారుమోగిపోతాయి. అలాంటి ప్రత్యేక సందర్భంలో, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఎంతో మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.వారాహి అమ్మవారి పేరుతో గోసేవాపొదిలి కాలేజీ రోడ్డులో గల గోశాలలో వారాహి అమ్మవారి పేరుమీద గోసేవా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. అమ్ములు రాజేష్ గారు గోవులకు ఆహారం పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గోవులను పోషించడం, వాటికి సరైన ఆహారం అందించడం ద్వారా ధార్మిక సేవను నిర్వర్తించనున్నారు.గోసేవా ప్రాముఖ్యతభారతీయ సంస్కృతిలో గోమాత ఎంతో పవిత్రమైనది. పురాణాల ప్రకారం, గోవు శరీరంలో సమస్త దేవతలు నివసిస్తారని విశ్వాసం. గోసేవా చేయడం అనేక పుణ్యఫలాలను అందిస్తుందని చెప్పబడింది. శివుని ప్రీతికరమైన ఈ గోసేవా మహాశివరాత్రి నాడు జరగడం విశేషం.శివుని కృపకు పాత్రులవ్వాలని ఆకాంక్షిస్తూ, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించనుంది. భాగస్వామ్యంతో గోసంరక్షణకు మద్దతునివ్వాలని ప్రతి ఒక్కరిని కోరుతోంది.

## పోసాని అక్రమ అరెస్టు ఖండిస్తున్నాం

### వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి



మడకశిర(జనం రిపోర్టర్ ): మడకశిర పట్టణంలోని విలేకర్ల సమావేశంలో వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అక్రమ అరెస్టులతో వేధింపులకు గురి చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి పేర్కొన్నారు. పోసాని కృష్ణ మురళి అక్రమ అరెస్టు ఖండిస్తున్నామని న్యాయస్థానం అనేకమార్లు బి.ఎన్.ఎస్111 సెక్షన్ లు వర్తించవని పేర్కొన్నప్పటి కీ కూడా ఆ వ్యవస్థలను కూడా పట్టించుకోకుండా అవే సెక్షన్ల తో అక్రమ కేసు లు నమోదు చేసి ప్రతిపక్ష పార్టీల నాయకులను కళాకారులను వేధిస్తూ న్యాయ వ్యవస్థ వ్యాఖ్యలను కూడా పట్టించుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగల కూడాజరుపుకోకుండా అరెస్టులతో ప్రజల మనోభావాలను కూడా కించపరుస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, పోసాని రాజకీయాలకు దూరంగా ఉంటున్నానని ప్రకటించిన వెంటాడి వేధిస్తున్నారనీ పేర్కొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినమున కమనీయము శ్రీ స్వామివారి కళ్యాణం







పెదకాకాని గుంటూరు (జనం రిపోర్టర్ ):మహాశివరాత్రి పర్వదినమున గుంటూరు నలుమూలల నటువంటి శివాలయాలు భక్తులతో శివనామస్మరణతో పోరెత్తిన దేవాలయాలు పోటే తిన భక్తులు ఉదయం 5 గంటల నుంచి శివాలయంలోని అన్ని గుడులలో భక్తులతో కలకలలాడుతూ భక్తులు శివనామస్మరణతో గుడి చుట్టూ ప్రదక్షిణ చేస్తూ శ్రీవారి దర్శనం చేసుకున్న భక్తులు హారతులు నైవేద్యములు ప్రసాదములతో అనేకమంది సేవా దృక్పథం కలిగినటువంటి మజ్జిగ పులిహోర పొంగలి ఇలా అన్నదానం నలుమూలల వారికి మజ్జిగ మంచినీరు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వచ్చిన జనానికి అన్ని విధాల సౌకర్యాలు కల్పించిన దేవస్థానం కమిటీలు ఈవోలు భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా ఏర్పాట్లను రంగా రంగ రంగ వైభవంగా తీర్చిదిద్దిన వైనం అలంకరణలు విద్యుత్ దీపాలతో అతి సుందరంగా దేవాలయాలను ముస్తాబు చేసినటువంటి వయనం తోరణాలు పూలతో ఎంతో అందంగా అలంకరించిన వైనం భక్తులు పరవశించిన వేళ శివనామ స్మరణతో దేవాలయాల్లో ఉన్నటువంటి భక్తులు ఆనందోత్సవాలతో పరవశించిపోయిన మహాశివరాత్రి రోజున కుటుంబ సమేతంగా దేవుని దర్శనంతో భక్తులు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు మంచి క్యూ లైన్ లో దర్శనంలో ఇబ్బంది కలగకుండా వారికి అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తి చేసిన వైనం భక్తులు పరవశించిన వేళ గుంటూరు నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని ఆనంద పరవశితులైనారు దేవాలయాల వారు ఏర్పాటు చేసినటువంటి ఏర్పాట్లు చూసి భక్తులు ఆనందం వ్యక్తం చేశారు

## సాదారణ మహిళగా క్యూ లైన్లో నుంచోని ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ )::అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సాదారణ మహిళగా క్యూ లైన్లో నుంచోని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు అనంతరం ఎమ్మెల్సీ కూటమి శిబిరం వద్దకు వచ్చి ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఓటింగ్ సరళిని



చూసి ఆయన విజయం పట్ల ధీమా వ్యక్తంచేశారు రంపచోడవరం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్ ఓటింగ్ సరళిని పరిశీలించి పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ కన్వీనర్,ఎన్నికల బూత్ ఏజెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక



కుక్కునూరు (జనం రిపోర్టర్ ): కుక్కునూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి, మండల వ్యాప్తంగా 272 ఓట్లు ఉండగా,దీనిలో 204 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు,దీనిలో పురుషులు 131, మహిళా ఓటర్లు 73 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు

## : 37 ఏళ్ళ తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చిన్ననాటి ముచ్చట్లతో ఆనందక్షణాలు



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-1988 సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 37 ఏళ్ళ తరువాత గురువారం అదే పాఠశాలలో కలుసుకొన్నారు వారి కలయికలో ఆనందానికి అవధులు లేవు.ఎలా ఉన్నావు ఏమి చేస్తున్నావంటూ ఒకరినొకరు పలుకరించుకొన్నారు చాలా మంది విద్యార్థులు సుదూర ప్రాంతాలైన కేరళ, హైద్రాబాద్, తదితర ప్రాంతాల నుండి రావడం జరిగింది పాఠశాలలో చదివేరోజుల్లో అప్పటి ఉపాధ్యాయులు బోధన సమయంలో ముచ్చట్లుతో ఆహ్లాదంగా గడిపారు. భోజనాలను చేసి శివరాత్రి ఉత్సవాలకు వెళ్ళి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామిని దర్శించుకొన్నారు. జలపాతాలను చూసి తిరిగి జడ్డంగి ప్రధాన రహదారికి చేరుకొని స్వస్థలాలకు తరలివెళ్లారు.ఈకార్యక్రమంలో పి.సత్యనారాయణ,ఎస్. బుజ్జి,టి. వి. ఎస్ శ్రీనివాస్,ఎస్.శ్రీనివాస్,లలిత,హేమలత, ఎన్. వెంకట పద్మజ,శేషారత్నం,జాన్సీ,శ్రీలక్ష్మి,వెంకటరమణ,యం.రాజు, కొండలరావు,జనార్ధన్,సురేష్ బాబు,రమేష్,దుర్గాప్రసాద్, వసంతరాయుడు,పైడిరాజు, విగ్నేశ్వర్రావు,జగపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో టిడిపి నాయకుల దౌర్జన్యం అక్రమాలు




పెదకాకాని (జనం రిపోర్టర్ ):పెదకాకాని ఈరోజు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో టిడిపి అక్రమాలు అడుగడుగునా దౌర్జన్యాలు కొంతమంది అధికారులు అతి ఉత్సాహం ప్రదర్శించారు ఒక పార్టీకి కొమ్ముకాస్తూ వాళ్ల వృత్తి ధర్మం మరిచి అధికారులమని తెలిసిన వారు ఉదయం నుండే బూతు ఏజెంట్ల నిర్వహణ నుండి అక్రమాలకు పాల్పడింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పోలింగ్ బూతుల్లో డమ్మీ అభ్యర్థుల తరపున ఏజెంట్లను ప్రతి బూతు లో ఇద్దరిని కూర్చోబెడతం తక్కెళ్ళపాడు ఉప్పలపాడు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పెదకాకాని పోలింగ్ జరిగే ప్రాంతంలో తిరుగుతూ దొంగ ఓట్లు వేయటానికి మొత్తం పోలింగ్ బూతులు ఆక్రమించే ప్రయత్నం చేశారు అక్కడ ఉన్న సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ కేఎస్ లక్ష్మణ్ రావు తరపున ఉన్న పోలింగ్ బూత్ ఏజెంట్లు దొంగ ఓట్లు వేసే వారిని నివారించే ప్రయత్నం చేయగా వాదోప వాదనలు జరిగే క్రమంలో పోలీస్ వారి జోక్యంతో అందరిని బయటకి పంపించడం జరిగింది తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారం ఉందని ఇంత దౌర్జన్యానికి పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని విజ్ఞత కలిగిన ఓటర్స్ విజ్ఞులు అయినా గ్రాడిట్స్ ఎలక్షన్ లో కూడా ఇంత దౌర్జన్యానికి పాల్పడతాన్ని శివాజీ తీవ్రంగా ఖండించాడు

# : జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారుల సమన్వయం తో పోలింగ్ ప్రక్రియ విజయవంతం పకడ్బందీగా పోలీస్ బందోబస్తు



కరీంనగర్,(జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లాలో మెదక్ ం నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. దీంతో ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా ముగిసింది. 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు ,18 టీచర్స్ పోలింగ్ స్టేషన్లలో గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఎమ్మెల్సీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అటు అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళికను రచించారు జిల్లా కలెక్టర్. ఆ మేరకు ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపారు. కరీంనగర్ లోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచనున్నారు. ఈ మేరకు వాటిని స్వీకరించినందుకు అధికారులు రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చే ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్ లను ఎక్కడికి అక్కడ అధికారులు స్వీకరించి భద్రపరచనున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాటు చేశారు. అంబేద్కర్ స్టేడియంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూముల 24 గంటల పాటు నిఘా నీడన పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం అర్ధరాత్రి వరకు అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు చేరుకొనున్నాయి.15 జిల్లాల పోలింగ్ స్టేషన్లో నుంచి ఎన్నికల విధులను నిర్వహించిన అధికారులు, సిబ్బంది బ్యాలెట్ బాక్సులు ఎన్నికల సామాగ్రిని కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి తీసుకురానున్నారు. ఈ మేరకు పటిష్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్



లను తరలించనున్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారు. అన్ని జిల్లాల్లో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేశారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్ల లో ఎన్నికలు జరిగాయి.

### కరీంనగర్ జిల్లాలో..

### కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు.

మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగింది. ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.హుజురాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ల లో ప్రశాంతంగా పోలింగ్ సాగింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో పాల్గొన్నారు. . జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వర్తించారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. పలు ప్రాంతాల్లో నాలుగు గంటల లోపల పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు అధికారులు. ఆయా చోట్ల ఆరు ఏడు గంటల వరకు కూడా పోలింగ్ జరిగింది. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్కు తరలించనున్నారు.

### పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

కరీంనగర్ లోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కరీంనగర్లోని డాక్టర్ స్ట్రీట్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గల గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ ను సందర్శించారు. పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్

కరీంనగర్ లోని ముక్రంపురలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రాడ్యుయేట్ ఎన్నికల పోలింగ్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యూ లైన్ లో వెళ్లి గ్రాడ్యుయేట్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదే పోలింగ్ కేంద్రంలో అడిషనల్ కలెక్టర్



ప్రఫుల్ దేశాయ్ తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో కలెక్టర్ అధికారులకు, ఎన్నికల సిబ్బంది కి అభినందనలు తెలిపారు.

### మూడో తేదీన ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు.. పకడ్బందీగా అధికారులు ఏర్పాట్లు..

ఈనెల మూడో తేదీన సోమవారం రోజున ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. కరీంనగర్ లోని బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నారు. కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడానికి ఇప్పటికే అధికారులకు సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు కౌంటింగ్ నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పటిష్టమైన బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు జరగనుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com